సాక్షి 24|7

వికారాబాద్

ఆదివారం 20-8-2017



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు

ఆరంభం అదిరింది!

- సందడిగా 5వ జాతీయ లగోరీ జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

వివరాలు 16లో ▶



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి, చిత్రంలో జెడ్పీచైర్‌పర్సన్, కలెక్టర్ తదితరులు

- నిధుల మళ్లింపుపై కాంగ్రెస్ నిరసన
- స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని మండిపాటు
- బైఠాయింపు.. సమావేశం బహిష్కరణ
- రాజకీయం చేయవద్దని మంత్రి హితవు
- ప్రభుత్వ పనులకు ఇసుక ఇవ్వకపోతే ఎలా?
- తాండూరు సబ్ కలెక్టర్ తీరుపై మహేందర్‌రెడ్డి గుస్సా
- వాడీవేడిగా జెడ్పీ సర్వసభ్య సమావేశం

అట్టుడికింది..

సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

స్థానిక సంస్థల నిధులకు ప్రభుత్వం కత్తెర వేయడంపై జిల్లా పరిషత్ సమావేశం అట్టుడికి పోయింది. ట్రాన్స్‌ఫర్ డ్యూటీ, సీనరేజీ నిధులు విదిల్చకుండా దాటవేత ధోరణిని అవలంబిస్తున్న సర్కారు వైఖరిపై ప్రతిపక్ష పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. నిధుల విడుదలకు నిర్దిష్ట హామీ ఇవ్వకపోవడంతో పోడియం ముందు ఆందోళనకు దిగిన కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతుగా

మిగతా 2వ పేజీలో ▶

ఉల్లం‘ఘనుల’కు దాడుల దడ!

వివరాలు 3లో ▶



వివరాలు 8-9లో ▶

ఎమ్మెల్యే కాలనీ సొసైటీ అధ్యక్షుడిగా సిద్ధయ్య

సాక్షి, హైదరాబాద్: బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని ఎమ్మెల్యే కాలనీ వెంకటేశ్వర కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే జి.సిద్ధయ్య ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. సహకార శాఖ రిజిస్ట్రార్ రాజేంద ర్‌రెడ్డి ఎన్నికల అధికారిగా సొసైటీ కార్యాల యంలో శనివారం జరిగిన ఎన్నికలకు సిద్ధయ్య మినహా మరెవరూ నామినేషన్ వేయకపోవడంతో... ఆయనను అధ్యక్షు డిగా ప్రకటించి ధ్రువపత్రం అందజేశారు. రాజ్యసభ సభ్యుడు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సొసైటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమ యంలో మరణించగా, ఆ స్థానం ఖాళీ కావ డంతో తిరిగి ఎన్నికలు నిర్వహించారు.


సిద్ధయ్యకు ధ్రువపత్రం అందజేస్తున్న దృశ్యం

సొసైటీ ఉపాధ్యక్షుడిగా బెంజిమెన్ నియమి తులయ్యారు.

వినూత్నంగా ఆలోచించాలి

ఫీచర్లు, ప్రయోగాలు పుస్తకావిష్కరణ సభలో అల్లం నారాయణ

సాక్షి, హైదరాబాద్: సమాజంలో ప్రతి ఒక్కరూ వినూత్నంగా ఆలోచిం చాలని, అలా ఆలోచించినప్పుడే బాహ్య ప్రపంచానికి మనలోని కొత్త కోణం కనిపిస్తుందని ప్రెస్‌అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు సతీష్‌చంద్ర రచించిన 'ఫీచర్లు ప్రయోగాలు' పుస్తకావిష్కరణ సభ శనివారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్‌గ్రామర్ స్కూల్లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన అల్లం నారాయణ మాట్లాడుతూ..కొత్తగా ఆలోచించే వ్యక్తుల్లో సతీష్‌చంద్ర ముందుంటారన్నారు. అందుకే సమాజానికి తన రచనల ద్వారా చక్కటి పుస్తకాలను అందిస్తున్నారన్నారు. విద్యావేత్త చుక్కా రామయ్య మాట్లా డుతూ..సతీష్‌చంద్ర అన్ని కోణాల్లో విశ్లేషణ చేయగలిగిన వ్యక్తి అన్నారు. జర్నలిస్టుగా ఉన్నప్పటి నుంచి ఆయన వివిధ వర్గాల పనితీరు గురించి ఆలోచించడం అభినందనీయమన్నారు. కవి, బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఫోరం ఫర్ బెటర్ సొసైటీ హైదరాబాద్


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అల్లం నారాయణ, చుక్కా రామయ్య

అధ్యక్షులు ఎం.వేదకుమార్, మహబూబ్‌నగర్ జాయింట్ కలెక్టర్ శివకు మార్, సీనియర్ జర్నలిస్టు నందిరాజు రాధాకృష్ణ, ఏపీ కాలేజ్ ఆఫ్ జర్న లిజం కరస్పాండెంట్ గౌరీచందర్ తదితరులు పాల్గొన్నారు.



అందాల రాశి

మేడ్చల్ మండలం జ్ఞానాపూర్‌లోని హితం ఇంజినీరింగ్ కళాశాలలో సినీ నటి రాశీఖన్నా సందడి చేసింది. 'ఫ్రెషర్స్ 2కె 17' పేరుతో కళాశాలలో శనివారం నిర్వహించిన కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థులతో ఆడిపాడి ఉత్సా హంగా గడిపారు. ఫొటోలకు ఫోజులిచ్చి హంగామా చేశా రు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ పూర్తి చేసుకున్న విద్యా ర్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రసాద్, ప్రిన్సిపల్ రామకృష్ణరాజు, డీన్ ప్రభాకర్, డైరక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

– మేడ్చల్

అట్టుడికింది..


సెల్ ఫోన్ బిజీలో కలెక్టర్


డీపీఓ మాజిద్

▶ మొదటి పేజీ తరువాయి

నిలిచింది. శనివారం చైర్‌పర్సన్ సునీతారెడ్డి అధ్యక్షతన రంగారెడ్డి జెడ్పీ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ జంగారెడ్డి మాట్లా డుతూ స్థానిక సంస్థలకు న్యాయబద్ధంగా రావాల్సిన నిధులకు ప్రభుత్వం కోత పెట్టడం.. మండలానికి రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించి.. ఇప్పటికీ నయాపైసా విడుదల చేయకపోవడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇదే సమ యంలో జంగారెడ్డికి అండగా నిలిచిన మిగతా సభ్యులు నిధులివ్వాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ పోడియం ముందుకు దూసుకొచ్చారు. గతేడాది తాగునీటి ఎద్దడిని అధిగమిం చేందుకు పంచాయతీలు వినియోగించిన వాటర్‌ట్యాంకర్ల బకాయిలు చెల్లించేందుకు సీఎం అంగీకరించారని, వారం, పదిరోజుల్లో దీనిపై ఉత్తర్వులు వెలువడుతాయని రవాణా మంత్రి మహేందర్‌రెడ్డి చెప్పారు. అలాగే సీనరేజీ, టీడీ నిధులపై కూడా ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీనిపై తీర్మానం చేద్దామని, తన మాటపై విశ్వాసం ఉంచి నిరసనను విరమించుకోవాలని కోరారు. మంత్రి సమాధానానికి సంతృప్తి చెందని కాంగ్రెస్, టీడీపీ జెడ్పీటీసీలు పోడియం ఎదుట బైఠాయించి.. ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ దశలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలకు నిధులు రాకపోవడంతో గ్రామాల్లో ఇబ్బం దులు ఎదురవుతున్నది వాస్తవమేనని, దీనిపై ప్రభుత్వ స్థాయిలో చర్చించి నిధులు రాబట్టేలా చర్యలు తీసు కోవాలని మంత్రిని కోరారు. అయినా శాంతించని సభ్యు లపై మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మండిపడ్డారు. 'నినా దాలు చేస్తే చూస్తూ ఊరుకోం. మిమ్మల్ని బయటకు పంపు తాం' అని వ్యాఖ్యానించడంతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టిన జెడ్పీటీసీ సభ్యు లు.. ఇది అసెంబ్లీ కాదు.. ఇది మా సభ అని గుర్తుంచుకోండి అన్నారు. నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటే సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తానని సుధీర్ అనడంతో సమావే


ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి


ఎమ్మెల్యే యాదయ్య

శంలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఒకదశలో నువ్వెంత అంటే నువ్వెంత అని వాగ్వివాదానికి దిగారు. పరిస్థితి చేజా రుతుందని గమనించి కాంగ్రెస్ సభ్యులను తీసుకెళ్లేందుకు పోలీసులు సమావేశ మందిరంలోకి రప్పించడంతో ప్రభుత్వ తీరును నిరసిస్తూ విపక్షాల సభ్యులు సమావేశాన్ని బహిష్క రించారు. ఈ అంశంపై శామీర్‌పేట ఎంపీపీ చంద్రశేఖర్‌యా దవ్ మాట్లాడుతూ నిధులకు మంగళం పాడడం ద్వారా స్థానిక సంస్థల నోట్లో మట్టికొట్టారని, నిధులు బదలాయిం చడం ద్వారా ఆదుకోవాలని కోరారు.

ఇసుక లేక ఆగిన అభివృద్ధి పనులు..

'ఇసుక లభించకపోవడంతో అభివృద్ధి పనులు ఆగిపో యాయి. తాండూరులో ఇసుకకు తరలింపునకు అనుమతి ఇవ్వకుండా సబ్‌కలెక్టర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. ఆయన వైఖరితో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది. డీడీలు కట్టి రోజులు గడుస్తున్నా పట్టించుకోవడంలేదు. ఆఖరికి ప్రభుత్వ కార్యక్రమాలకు అనుమతి లేకుండా ఇసుకను వాడారని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు మెమో ఇచ్చారు. ఇదేం బాగోలేదు. ఇసుకకు అనుమతి ఇవ్వకపోవడంతో ఆర్ అండ్‌బీ పనులు నిలిచిపోవడం ఏమిటండీ? ఈ వ్యవహా రంపై చర్చించేందుకు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తాం. సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం' అని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. తాండూరు ప్రాంతంలో ఇసుక తరలింపునకు నిబంధనల ప్రకారం డిమాండ్ డ్రాఫ్టులు చెల్లించినా.. అనుమతులు ఇవ్వకపో వడంపై జిల్లా పరిషత్ సమావేశంలో వాడీవేడి చర్చ జరిగిం ది. రోడ్లు భవనాలశాఖ పనుల ప్రగతిని వివరిస్తున్న సమ


ఎమ్మెల్యే సంజీవరావు


ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి

యంలో ఇసుక అంశంపై చర్చకు దారితీసింది. క్యాంపు కార్యాలయం సహా వంతెనల నిర్మాణానికి అవసరమైన ఇసుక అందుబాటులో లేకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతోందని ఈఈ మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో వికారాబాద్ కలెక్టర్ దివ్య మాట్లాడుతూ.. దరఖాస్తు చేస్తే సరిపోదని, తనను సంప్రదించాల్సిందని వ్యాఖ్యానించారు. తాండూరు జెడ్పీటీసీ రవిగౌడ్, యాలాల ఎంపీపీ సాయన్నగౌడ్ మాట్లాడుతూ ఇది కేవలం ఒక ఆర్ అండ్‌బీ సమస్య కాదని, అన్ని విభాగాలకు ఇదే ఇబ్బంది ఏర్పడుతుందని మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. సొంత పనులకుగాకుండా.. ప్రభుత్వ పనులకు డీడీలు చెల్లిం చినా.. ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వకుండా సబ్‌కలెక్టర్ కాలాయాపన చేస్తున్నారని అన్నారు. సభ్యులు అభిప్రా యాలతో ఏకీభవించిన మంత్రి మహేందర్.. సబ్‌కలెక్టర్ వ్యవహారశైలి సరిగ్గా లేదని, ఆర్‌అండ్‌బీ ఈఈకి చార్జిమెమో ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. వ్యక్తిగత అవసరాలకు కాకుండా ప్రభుత్వ పనులకు ఇసుకను వినియోగిస్తే తప్పేంటని నిలదీశారు. ఒకవేళ అది తప్పుగా కనిపిస్తే హెచ్చరిస్తే సరిపోయేది కదా? మెమో జారీ చేయడం సమర్థనీయంకాదన్నారు.

పంటల బీమా ఏదీ?

మూడేళ్ల కాలంలో ఇప్పటివరకు ఒక రైతుకు కూడా పంటల బీమా పథకం కింద సాయం అందకపోవడం దారుణమని ఇబ్రహీంపట్నం ఎంపీపీ మల్రెడ్డి నిరంజన్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లిస్తున్నా బీమా వర్తింపులో సాంకేతిక సమ స్యలు ఎదురవుతున్నాయని జిల్లా వ్యవసాయాధికారి గీత అన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ కింద మాత్రమే పరిహారం అందుతుందని, వ్యక్తిగతంగా ఇది వర్తించడంలేదని వివరిం చారు. ఈ సమాధానంతో ఏకీభవించని వికారాబాద్ కలెక్టర్ దివ్య మాట్లాడుతూ గ్రూప్ ఇన్సూరెన్స్ నిబంధనలను సడలిస్తే తప్ప పరిహారం వచ్చే పరిస్థితి లేదన్నారు. వ్యక్తిగ తంగా ప్రీమియం కట్టించుకోని బీమా చెల్లింపు వచ్చేసరికి గ్రూపు కింద పరిగణనలోకి తీసుకోవడం సబబుగాలేద న్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లింపులో జరిగిన జాప్యం కారణంగానే బీమా నిధులు ఇంకా రాలేదని మేడ్చల్ కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, రంగారెడ్డి జేసీ కలెక్టర్ సుందర్ అబ్నార్, ఇన్‌చార్జి సీఈఓ రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలు ప్రారంభించరా?

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణాలు పూర్తి చేసుకున్నా.. ప్రారంభించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సౌక ర్యాలు ప్రజల దరికి చేరడంలేదని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. ఎలిమినేడు, మైసిగండి తదితర ఆరుచోట్ల పీహెచ్ సీలు మంజూరైనా డాక్టర్ల కొరత కారణంగా అందుబాటు లోకి తీసుకురాకపోవడం శోచనీయమన్నారు. ఇబ్రహీంపట న్ణంలో పోస్టుమార్టం చేసేందుకు కూడా వైద్యులు లేరని నిరంజన్‌రెడ్డి అనగా.. 24 గంటలు వైద్య సేవలందించాల్సిన ఆ ఆస్పత్రిలో సాయంత్రం వేళ మందుబిళ్లలు కూడా దొరక డంలేదని మంచాల ఎంపీపీ జయమ్మ వ్యాఖ్యానించారు. షాబాద్‌లో పోస్టుమార్టం సేవలను పునరుద్ధరించాలని ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి కోరారు. ఇదిలా ఉండగా, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు బిల్లులు రావడంలేదని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. నిధుల సమస్యలేదని దశలవారీగా చెల్లిస్తామని డీఆర్‌డీఓ ప్రశాంత్ కుమార్ సమాధానమిచ్చారు. బహిరంగ మలమూత్ర విస ర్జన రహిత జిల్లాగా మేడ్చల్ ఎంపికయ్యిందని, మరు గుదొడ్లు నిర్మించే సమయంలో రెండు గుంతలు తవ్వుకోవా లని, స్థలాభావం వల్ల గుంతలు తవ్వే పరిస్థితి లేకపోతే ఊరికి చివర మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని మేడ్చల్ కలెక్టర్ ఎంవీ రెడ్డి భరోసా ఇచ్చారు. అనంతగిరిపల్లిలో ప్రభుత్వ ఆస్పత్రికి ఆధునాతన వైద్య పరికరాలు తరలించి.. గుట్టుచప్పుడు గాకుండా వాటిని ఇప్పుడు అక్కడి నుంచి తరలించారని వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. ఈ ఆస్పత్రిని వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు కలెక్టర్ దివ్య హామీ ఇచ్చారు.

బాల్యవివాహం నిలిపివేత

అనంతగిరి(వికారాబాద్): అధికారులు ఓ బాల్య వివాహాన్ని నిలిపివేశారు. ఈ సంఘటన మండల పరిధిలోని పీలారంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన ఓ యువకుడికి మండలంలోని పులుమద్ది గ్రామానికి చెందిన బాలికతో ఆదివారం వివాహం చేసేందుకు ఇరువర్గాల పెద్దలు నిర్ణయించి అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. బాల్య వివాహం విషయమై గుర్తుతెలియని వ్యక్తులు చైల్డ్‌లైన్ నంబర్ 1098కు సమాచారం ఇచ్చారు. ఇరు కుటుంబాల పెద్దలను వికారాబాద్ తహసీల్దార్ చిన్నప్పలనాయుడు తన కార్యాలయానికి పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి బాల్యవివాహాన్ని నిలిపివేశారు. అమ్మాయి మైనారిటీ తీరేవరకు వివాహం చేయబోమని హామీ పత్రాన్ని రాయించుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బాల్య వివాహాలు చేస్తే 2 సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తామని తహసీల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ ఎల్ల య్య, చైల్డ్‌లైన్ ప్రతినిధి శ్రీనివాస్, దేవకుమారి, పులుమద్ది ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు శివయ్య, పాండురంగారెడ్డి ఉన్నారు.


ఎన్నేపల్లి రెవెన్యూ పరిధిలో మొక్కజొన్నకు రక్షణగా..

పంటలకు చీరలే రక్షణ!

ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేస్తున్న పంటలకు పందుల బెడద అధికంగా ఉంది. దీంతో అన్నదాతలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట చేతికి అందివచ్చినా పందుల పాలవుతుంది. దీంతో రైతులు తమ పొలాల చుట్టూ చీరలను కట్టడంతో పందులు బెదిరి పోతున్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న, జొన్న, క్యారెట్, టమాట, పెసర, మినుము రైతులు పొలాల చుట్టూ రక్షణగా చీరలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

-పూడూరు(పరిగి)

పిల్లలతో ఏపని చేయించినా నేరమే

- బాల్య వివాహాలు చేస్తే కఠినచర్యలు
- లోక్‌అదాలత్‌లను వినియోగించుకోవాలి
- న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి భారతీదేవి


మాట్లాడుతున్న న్యాయమూర్తి భారతీదేవి


పరిగి: సమాజంలో చట్టాలపై అవగాహన పెరగడంతోనే నేరాల అదుపు సాధ్యమని పరిగి మున్సిఫ్‌కోర్టు న్యాయమూర్తి భారతి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నస్కల్ కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తద్వారా ఏది తప్పు.. ఏది ఒప్పు అనే విషయం తెలుస్తుందన్నారు. బడీడు పిల్లలచేతో ఏ పని చేయించినా నేరమేనన్నారు. అది వారి ఎదుగుదలకు హాని కలిగించడమేనని స్పష్టం చేశారు. మైనర్లతో పనిచేయించుకునేందుకు ఎలాంటి అగ్రిమెంట్లు చేసుకున్నా చట్ట ప్రకారం చెల్లవని తెలిపారు. బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

బాల్య వివాహాలతో బాలికల జీవితాలు నరకప్రాయం అవుతుందని అభిప్రాయపడ్డారు. వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. మహిళల రక్షణ కోసం బాల్య వివాహ నిరోధక చట్టం, గృహహింసా చట్టం, వరకట్న నిషేధిత చట్టాలు ఉన్నప్పటికీ ఇంకా హింస కొనసాగుతుండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్ అదాలత్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనిద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. లోక్‌అదాలత్‌లో వ్యాజ్యాలు అక్కడికక్కడే పరిష్కరించుకునేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఉల్లం'ఘనుల'కు దాడుల దడ!

- బషీరాబాద్ మండలంలో మూతపడిన గనులు
- కోత మిషన్‌లతో అక్రమార్కుల పరార్
- ఎక్మాయిలో రెండో రోజుకొనసాగిన తనిఖీలు
- పోలీస్‌స్టేషన్‌కు యంత్రాలు, వాహనాలు తరలింపు


సీజ్ చేసిన యంత్రాలను ట్రాక్టర్‌లోకి ఎక్కిస్తున్న దృశ్యం


దాడుల భయంతో బోసిపోయిన గనులు

బషీరాబాద్(తాండూరు): ఎక్మాయి ఘటనతో ఉల్లం'ఘనుల'కు దాడుల దడ పట్టుకుంది. బషీరాబాద్ మండలంలోని నవల్గా, కొర్విచెడ్, క్యాద్గీర, జీవన్గీ గ్రామాల్లోని నాపరాతి గనులన్నీ శనివారం మూతపడ్డాయి. 'ఎక్మాయి గట్టు'పై సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా శుక్రవారం పంజా విసరడంతో అక్రమార్కుల వెన్నులో వణుకు మొదలైంది. ఎప్పుడు ఎక్కడి నుంచి అధికారులు విరుచుకుపడుతారోననే భయంతో గనుల్లో పనిచేస్తున్న నాపరాతి కోత యంత్రాలను, వాహనాలను శుక్రవారం రాత్రికి రాత్రే ఖాళీ చేశారు. వాటిని రహస్య స్థావరాలకు తరలించారు.

నిత్యం రాళ్ల కోతల శబ్దం, కూలీల లొల్లితో కనిపించే గనుల్లో శనివారం నిశబ్ద వాతావరణం నెలకొంది. తమ గనులకు లీజులు ఉన్నాయని ఇన్ని రోజులు దర్జాగా నాపరాతిని తరలించిన కొందరు బడా నాయకులు సైతం దాడుల భయంతో గనుల్లో కార్యకలాపాలను నిలిపి వేశారు. అన్ని అనుమతులు ఉంటే వారు ఎందుకు భయపడుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో మండలంలోని కొందరు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిరంతరంగా తవ్వకాలు జరిపే సదరు నాయకుల గనులు సైతం శనివారం మూతపడ్డాయి. గనుల్లో ఉన్న కోత కోసే యంత్రాలను, పరికరాలను సైతం అక్కడి నుండి రహస్య ప్రాంతాలకు తరలించారు.

'ఎక్మాయి గట్టు' రట్టు

తాండూరు సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కొరడా విసరడంతో 'ఎక్మాయి గట్టు' రట్టయింది. సంవత్సరాల తరబడి తవ్వకాలు జరుపుతున్న గనులు మొదటి సారి పూర్తిగా ఖాళీ అయ్యాయి. శుక్రవారం రాత్రంతా రెవెన్యూ, ప్రత్యేక పోలీసు బలగాలు గట్టులో అణువణువు జల్లెడ పట్టి యంత్రాలు, వాహనాలను సీజ్ చేశారు. ఎవరికీ అనుమతులు లేవని నిర్ధారణకు వచ్చిన తహసీల్దార్ వెంకటయ్య, ఎస్ఐ షర్ఫొద్దీన్ ఆధ్వర్యంలోని దాడుల బృందం శనివారం 25 కోత యంత్రాలను గనుల్లో నుంచి క్రేన్‌ల ద్వారా బయటకు తీశారు. వాటిని ట్రాక్టర్‌లలో బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతోపాటు సీజ్ చేసిన ఓ భారీ ప్రొక్లెయినర్‌తో పాటు 3 బైక్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఉల్లం'ఘనుల'పై కేసులు?

ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇన్ని రోజులు అక్రమంగా తవ్వకాలు జరిపిన వారిపై కేసులు నమోదు చేసే యోచనలో పోలీసు యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది. లీజులు లేకుండా గనుల తవ్వకాలు జరిపిన కొందరు.. ఒక దగ్గర లీజు తీసుకొని మరో దగ్గర తీసిన మరి కొందరు ఎలాంటి రాయల్టీ చెల్లించకుండా అక్రమ రవాణా చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అక్రమార్కులను గుర్తించి వారిపై కఠిన చర్యలకు రెవెన్యూ, మైనింగ్ యంత్రాంగం సిద్ధమవుతుంది. అయితే, మరోవైపు అధికారులు దాడులు ఆపాలని కొందరు నాయకులు అధికారులపై రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. శనివారం నిర్వహించిన దాడుల్లో ఉప తహసీల్దార్ తారయ్య, ఆర్ఐ సహదేవ్, వీఆర్‌ఓలు రాఘవేంధర్‌రెడ్డి, వెంకటయ్య, పెంటన్న, నారాయణరెడ్డి, వీఆర్ఏలు, పోలీసులు పాల్గొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
25.7°/21.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర


W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సింద్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్



భావి శాస్త్రవేత్తలను వెలికితీయడమే

‘అన్వేషిక’ లక్ష్యం

జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్

తాండూరు టౌన్: భావి శాస్త్రవేత్తల వెలికితీతయే అన్వేషిక లక్ష్యమని జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ నెంబర్‌వన్ పాఠశాలలో విజ్ఞాన భారతి, అన్వేషిక, తెలంగాణ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆధ్వర్యంలో ప్రయోగాలపై విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు ప్రశ్నించే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. వేటినీ గుడ్డిగా నమ్మకుండా అదెలా సాధ్యమైందో ఆలోచించాలన్నారు. నేడు ప్రపంచలోనే భారత శాస్త్రవేత్తలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ప్రయోగాత్మకంగా పాఠ్యాంశాలు బోధించడం వల్ల వారికి ఆసక్తి పెరుగుతుందన్నారు. భవిష్యత్‌లో శాస్త్రవేత్తలను తయారు చేసే కార్యక్రమాన్ని అన్వేషిక చేపట్టిందన్నారు. అనంతరం మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంప్రదాయం వెనుక సైన్స్ దాగి ఉందన్నారు. పెద్దలు చెబుతున్న మాటలు తీసిపారేయాల్సినవి కాదని, వాటి వెనుక ఉన్న నిగూఢమైన అర్థాన్ని అవగతం చేసుకోవాలన్నారు. విద్యార్థులు శాస్త్రవేత్తలు కావడానికి చిన్ననాటి నుంచే ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. ఈ పరీక్షలో పలు కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమ సంధాన కర్తగా వాసుదేవ్, సమన్వయ కర్తలుగా కమాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆనంద్, శ్రీధర్, సంధ్య తదితరులు వ్యవహరించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్

నాల్గో రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల సమ్మె



ధర్నాలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

కుల్కచర్ల(పరిగి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సెవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి నాల్గో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి, హస్నాబాద్, కుల్కచర్ల చెందిన ఉద్యోగులు కుల్కచర్ల తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తపాలా కార్యాలయంలో ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా అడ్డుకున్నారు. 160 సంవత్సరాలుగా తపాలా శాఖలో కొనసాగుతుందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు గ్రామీణ తపాలా ఉద్యోగులు నష్టపోతునే ఉన్నారన్నారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను కేంద్రం పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన విరమించలేది లేదని హెచ్చరించారు.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
130	150

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు:

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



సగానికి తగ్గిన పెసర దిగుబడి

- ధర అంతంతమాత్రమే..
- ఆందోళనలో రైతన్న..



నూర్పిడిలో రైతులు

బొంరాస్‌పేట(కొడంగల్): ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగులో పెసర పంట చేతికొచ్చింది. దిగుబడి మాత్రం పెట్టుబడి మిగిల్చ ని పరిస్థితి ఏర్పడింది. దీంతో పెసర సాగు రైతు ఖరీఫ్ పంటలపై ఉన్న రైతు ఆశలు అడియాశలయ్యాయి. మండలంలో రెండు వేల హెక్టార్లలో పెసర పంట సాగుచేయగా సకాలంలో సరైన వర్షాలు కురవక పోవడంతో దిగుబడి 30 శాతానికి పడిసోయింది.

ఎకరాకు బస్తా!

మండలంలో సరైన వర్షాలు కురవలేకపోవడంతో పెసరపంట దిగుబడిపై ప్రభావం చూపింది. నిరుడు కాలం కలిసొచ్చినందుకు ఎకరాకు పెసర 4 క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చేదని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎకరాకు ఒక క్వింటాలు లేదా క్వింటాలున్నర మాత్రమే వస్తోంది. దీంతో పెట్టుబడికే పరిపోయిందని మిగులుబాటు లేని వ్యవసాయం దండగని అంటున్నారు.

పెరగని మార్కెట్ ధరలు

సాధారణంగా దిగుబడి తగ్గినప్పుడు మార్కెట్‌లో ధరలు పెరుగుతాయి. కానీ.. నిరుడు పెసర క్వింటాలుకు రూ. 6వేల నుంచి రూ.6,800 దాకా మార్కెట్‌లో ధర పలికిందని రైతులు అంటున్నారు. పంట దిగుబడి తక్కువ ఉన్న ప్రస్తుత పరిస్థితిలో రూ.4 వేలు మాత్రమే పలుకుతోందని వాపోతున్నారు. ధరలు పెరుగుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600

సాక్షి వికారాబాద్
మన వికారాబాద్
ఆదివారం I ఆగస్టు I 20 I 2017



బంట్వారం(కోట్‌పల్లి): ఎన్కేపల్లి లింక్ రోడ్డు కంకర తేలి అధ్వానంగా తయారైంది. జిన్నారం గేటు నుంచి దాదాపు రెండు కిలోమీటర్లు నడవడానికి వీలులేకుండా తయారైంది. కొంత దూరం మెటలింగ్ చేసినప్పటికీ ప్రస్తుతం కంకర తేలింది. దీంతో ఎన్కేపల్లి, ఎన్నారం, బంటావ్వరం తదితర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

రుబెల్లా టీకాతో మేలు

– జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



నవాబుపేట: టీకా వేస్తున్న దృశ్యం



మొరంగపల్లి పాఠశాలలో..

నవాబుపేట: తట్టు, రుబెల్లా టీకాలతో పిల్లలకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. మండలంలోని పులుమామిడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా అమ్మతల్లి అని వివిధ రకాల చర్మ వ్యాధులతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఇక తట్టు, రుబెల్లా టీకాలతో అలాంటి రోగాలేవీ దరిచేరవన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రేవతి, హెచ్‌ఎం పాండు, ఏఎన్‌ఎం శంకరమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ కిష్టయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తట్టు టీకాలు తప్పనిసరి



మోమిన్‌పేట: టీకా సూది ఇస్తున్న వైద్యాధికారి

మోమిన్‌పేట: తట్టు టీకాలను తప్పని సరిగా వేయించాలని వైద్యాధికారి అబ్దుల్లా తెలిపారు. మండలంలోని మేకవనంపల్లిలో విద్యార్థులకు మిజిల్స్, రుబెల్లా టీకాలను శనివారం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకా అనగానే విద్యార్థులు భయాందోళనకు గురవుతారన్నారు. భవిష్యత్తులో ప్రాణాపాయం ఉన్న తట్టు నుంచి రక్షణ పొందేందుకే ఈ సూది మందులని తెలిపారు. తట్టు సోకడం వల్ల కొంత మందికి అంధవికారంగా అవుతారన్నారు. అందుకోసం భవిష్యత్తులో పిల్లలకు తట్టు సోకకుండా ఉండేందుకు ఈ టీకాలు ఇస్తున్నారన్నారు. 9నెలల నుంచి 15ఏళ్ల లోపు ఉన్న పిల్లలు ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

గురుదోట్లలో రెవెన్యూ గ్రామసభ

ధారూరు: మండలంలోని గురుదోట్లలో రెవెన్యూ గ్రామసభను శనివారం నిర్వహించారు. గ్రామ సభలో తహసీల్దార్ గాయాత్రి పాల్గొని రైతుల దరఖాస్తులను పరిశీలించి రికార్డులను సరిచేశారు. రైతుల నుంచి పట్టాదారు పేర్లలో మార్పులు, చేర్పులు, సర్వేనంబర్, ఖాతా నంబర్, విస్తీర్ణంలో పొరపాట్లు, మృతి చెందిన వారిస్థానంలో విరాసత్ కోసం దరఖాస్తులు తీసుకున్నారు. మొత్తం 542 ఖాతా నంబర్లు ఉండగా 56 దరఖాస్తులు అందాయి. దరఖాస్తులను పరిశీలించిన తహసీల్దార్ గాయత్రీ ఆయా రైతుల భూమి రికార్డులను తనిఖీ చేశారు. రైతులు భూ రికార్డుల్లో జరిగిన పొరపాట్లను సరిచేసి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామన్నారు. ఈ సభలో ఆర్‌ఐ యాదయ్య, వీఆర్‌ఓ శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

'స్వచ్ఛభారత్'లో మురుగు కాల్వల శుభ్రం

మోమిన్‌పేట: స్వచ్ఛ భాతర్ వారోత్సవాల్లో భాగంగా మొరగంపల్లిలో మురుగుకాల్వలను పంచాయతీ సిబ్బంది శనివారం శుభ్రం చేశారు. వర్షాకాలంలో వ్యాధులు సక్రమించకుండా మురుగు కాల్వల శుభ్రం, తాగునీటి పైపులైన్ లికేజీలను అరికట్టడం, గుంతలను పూడ్చడం తదితర పనులు చేపట్టాలి. అందుకోసం పంచాయతీల్లో స్వచ్ఛ భారత్ వారోత్సావాలు చేపట్టింది. అందులో భాగంగా మొరంగపల్లిలో మురుగు కాల్వలను శుభ్రం చేయిస్తున్నారు.

చెరువులకు పాలక మండళ్లను నియమించండి

మోమిన్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పాలక మండళ్లను ఏర్పాటు చేయకపోవడంతో ఆయకట్టు సవ్యంగా జరగడంలేదని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్ అన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా పూడిక తీత, మరమ్మతులను చేస్తూ నవీకరణ దిశగా పనులను చేపట్టుతున్నా, చెరువుల్లో నీరు ఉన్నా ఆయకట్టు నిర్ధేశించిన స్థాయిలో సాగు జరగడం లేదన్నారు. ఈ పాలక మండళ్ల గడువు ముగిసి కొన్నేళ్లు గడుస్తున్నా ఎన్నికలు జరుపకపోవడంతో నిర్వీర్యం అవుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే పాలక మండళ్లకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు.

కష్టపడితేనే ఉన్నతస్థాయికి చేరుతాం



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

వికారాబాద్ అర్బన్: ప్రతీ విద్యార్థి నిరంతరంగా కష్టపడితేనే జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని సరస్వతీ జూనియర్ కళాశాల చైర్మన్ వెంకట్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గౌలీకర్ ఫంక్ష న్ హాలులో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్స రం విద్యార్థుల స్వాగత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైందన్నారు. ఈ స్టేజీలో కష్టపడి చదివితే భవిషత్‌లో అంతగా సుఖపడుతారన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బస్వరాజ్ మాట్లాడుతూ కళాశాల స్థాపించిన నాటి నుంచి సాధారణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులతోనే అసాధారణ మార్కులు సాధించి కీర్తిప్రతిష్టలు పెంచుతున్నారన్నారు. మహనీయులైన స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం వంటి వారిని ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విశ్వభారతీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పుస్తకాలు చదవాలన్నారు. చైనా ఫోన్‌లపై మోజు ఎక్కువగా ఉందని, దాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

జ్ఞాపకాలను పదిలపరిచేది ఫొటోగ్రఫీ



మోమిన్‌పేట: జ్ఞాపకాలను పదికాలాల పాటు పదిలంగా ఉంచేందుకు ఉపయోగపడేదే ఫొటోగ్రఫీ అని మండల ఫొటో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు బస్వరాజు అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఫొటోగ్రఫీ ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తోందన్నారు. ఫొటోల వల్ల ప్రపంచంలో ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఉన్న వింతలను నేడు చూడగల్గుతున్నామన్నారు. ఒకప్పుడు కొందరికే పరిమితమైన ఫొటోగ్రఫీ సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రతి ఒక్కరి చేతిలో కెమెరాలు ఉన్నాయన్నారు. స్మార్ట్ ఫోన్‌ల వల్ల రోజు వారి సంఘటనలు కళ్ల ముందు చూడగల్గుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, కార్యదర్శి గోపాల్, ఫొటోగ్రాఫర్లు శేఖర్, శ్రీశైలం పాల్గొన్నారు.

గ్రామ స్థాయి కమిటీలు వేస్తాం: బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న రాములు

అనంతగిరి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ కమిటీలను గ్రామస్థాయి నుంచి వేసి పటిష్టవంతం చేస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. వికారాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓబీసీల అభ్యున్నతికి అహర్నిశలు పాటు పడుతోందన్నారు. ఓబీసీలకు అన్ని అవకాశాలు రావాలని ఆకాంక్షిస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శివరాజు, జిలా పార్టీ ప్రధాన కార్యదర్శులు రమేష్‌కుమార్, పాండుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ఇన్‌చార్జి నర్సింగ్‌రావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొప్పి సురేష్, కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

పంచాయతీగా ఏర్పాటు చేయాలి

మోమిన్‌పేట: మండలంలోని ఎన్కేపల్లి పంచాయతీకి అనుబంధ గ్రామమైన సయ్యద్ అల్లీపూర్‌ను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. సీనియర్ టీఆర్‌ఎస్ నాయకులు నరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో సయ్యద్‌అల్లిపూర్‌వాసులు మంత్రిని శనివారం కలిశారు. పంచాయతీకి వెళ్లాలంటే 9 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోందని వారు వాపోయారు. మంత్రిని కలిసిన వారిలో కమాల్‌రెడ్డి, రంగారెడ్డి, నర్సింహ్మారెడ్డి, గోపాల్, ముకుంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పోస్ట్‌మన్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

వికారాబాద్ అర్బన్: గ్రామస్థాయిలో పోస్టల్ సేవలను అందిస్తున్న పోస్టుమన్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ వికారాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు హరీప్ పటేల్, ప్రభు వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలంటూ నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. స్థానిక పోస్టాఫీస్ ఎదుట శనివారం సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐజీ డీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ నివేదికను అమలుచేయాలని కోరారు. జీడీఎస్‌లకు 8గంటల పని, సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలన్నారు. ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించడం మానుకోవాలన్నారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ సంఘం నాయకులు ప్రకటించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

బీసీఏలో ఇతర కులాలను కలుపొద్దు

వికారాబాద్ అర్బన్: బీసీఏలో ఇతర కులాలను కలుపొద్దని నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి మొగులయ్య ఒక ప్రకటనలో కోరారు. బీసీఏలో ఇతర కులాలను కలుపుతున్నట్లు బీసీ శాఖ మంత్రి జోగు రామన్న చేసిన ప్రకటన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కులాలను, కులవృత్తులను కాపాడుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని పేర్కొన్నారు. ఇలాంటి ప్రకటనలతో కులాల మధ్య గొడవలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.



నృత్యాంజలి

‘నృత్యాంజలి–2017’ పేరుతో కంటోన్మెంట్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్(డీపీఎస్)లో నిర్వహించిన పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో వివిధ నగరాల్లోని డీపీఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాద్, బెంగళూర్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. ఆంధ్రనాట్య కళ నిష్ణాతులు కళాకృష్ణ, స్కూల్ ప్రిన్సిపల్ శైలజా గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ కథక్ నృత్యకారులు రాఘవరాజ్ భట్, కూచిపూడి నర్తకి యామినిరెడ్డి, వైష్ణవి సాయినాథ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. – హైదరాబాద్

నంద్యాలలో వైసీపీ విజయం ఖాయం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య



మాట్లాడుతున్న కోళ్ల యాదయ్య

బొంరాస్‌పేట(కొడంగల్):

ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలో జరుగుతున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ సత్తా చాటుతారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని దుద్యాల, బురాన్‌పూర్, తుంకిమెట్ల, మదన్‌పల్లి మెట్లకుంట, దుప్‌చర్ల తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీల ఏర్పాటుపై ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో టీఆర్ఎస్, టీడీపీ ప్రజలను మభ్యపెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చక ఇష్టారాజ్యంగా రెండు ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు రాష్ట్రాల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై వ్యతిరేకత ఉందన్నారు. నంద్యాల ఎన్నికల్లో టీడీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజానేత జగన్‌వైపు మొగ్గుచూపుతూ వైఎస్సార్ సీపీని గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏఆర్ బాల్‌రాజ్, నాయకులు నర్సింహులు, చారి, మహిపాల్, రమేశ్, శ్యామ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రంగస్థల నాటకాలను ప్రోత్సహించాలి



శ్రీ కృష్ణ నరకాసుర నాటకంలో ఓ సన్నివేశం



శ్రీ కృష్ణ నరకాసుర నాటకంలో ఓ సన్నివేశం

వికారాబాద్ అర్బన్: రంగస్థల నాటకాలను ప్రోత్సాహించాల్సిన అవసరముందని ప్రముఖవ్యాపారవేత్త ఖజ్జం రాంచంద్రయ్య అన్నారు. నెలనెల వెన్నెల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆర్య వైశ్య కల్యాణ మండపంలో శ్రీ కృష్ణ నరకాసుర పద్య నాటకాన్ని శుక్రవారం రాత్రి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరుగుతుందో, సినిమాల్లో, యూటూబ్‌లో చూపిస్తున్న సంస్కృతి మానవీయ విలువలు అంతగా దిగజారుస్తోందన్నారు. నాటకాలను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు నాటక నంది, గరుడ తదితర అవార్డులను పొందిన నటీనటులు ప్రదర్శించిన శ్రీ కృష్ణ నరకాసుర పద్యనాటకం ఆబాలగోపాలాన్ని అలరించింది. అతిథులు డాక్టర్ సత్యనారాయణగౌడ్, విశిష్ట అతిథి మాలెల అంజిలయ్యగౌడ్, వికారాబాద్ జిల్లా రంగస్థల కళాకారుల సంస్థ, రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదనగల్ అంజిలయ్య, హుండెకారి సత్యనారాయణ, వీరకాంతం, సీహెచ్.మధుసూదన్‌రావు, కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దండుకుంటున్న టీఆర్ఎస్

- కాంగ్రెస్ హయాంలో పేదలపై భారం మోపలేదు
- కేసీఆర్‌వి హామీలే తప్పా ఆచరణ శూన్యం
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్



కొండాపూర్‌కలాన్‌లో పాదయాత్ర చేస్తున్న ప్రసాద్‌కుమార్

ధారూరు(వికారాబాద్): కాంగ్రెస్ ఏనాడు పేదలపై భారం మోపలేదని, ఇంటి ట్యాక్సుల పేరిట టీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బు దండుకుంటోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ కమిటీల నియామకాన్ని రాళ్లచిట్టెంపలిలో శనివారం ప్రారంభించారు. అనంతరం మున్నూరుసోమారం, కొండాపూర్‌కలాన్, ధర్మాపూర్, గడ్డమీది గంగారం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని పేదలు ఇంటి ట్యాక్సులు కట్టలేరని భావించిన కాంగ్రెస్ గ్రామీణ ప్రాంతాల్లో ట్యాక్సులు వసూలు చేయలేదని ఆయన గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం పేదల నుంచి వేలాది రూపాయలను ముక్కుపిండి మరీ వసూలు చేస్తోందన్నారు. ట్యాక్సులు చెల్లించని వారి రేషన్‌కార్డులు, పింఛన్లు రద్దు చేస్తామని హెచ్చరిస్తోందని, గత్యంతరం లేక అప్పులు చేసి డబ్బులు కడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తన హయాంలో నియోజకవర్గానికి రూ.600 కోట్లు రప్పించామని, ఇందులో రూ.274 కోట్లు చెరువుల మరమ్మతులకు కేటాయించినట్లు తెలిపారు. మిషన్ కాకతీయ కమీషన్ల పేరిట దండుకోవడానికేనన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, వికారాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మాన్‌సింగ్, బాలప్ప, రమేశ్‌కృష్ణ, సర్పంచ్‌లు పాండునాయక్, కన్నె బిచ్చన్న, పీఏసీఎస్ డైరెక్టర్లు సత్యనారాయణగౌడ్, సత్యనారాయణరెడ్డి, జిల్లా నిరుద్యోగుల జేఏసీ చైర్మన్ రవిశంకర్, నాయకులు సంగమేశ్వర్‌రావు, నారాయణరెడ్డి, బుజ్జయ్యగౌడ్, బల్వంత్‌రెడ్డి, చాకలి నర్సింహులు పాల్గొన్నారు.



‘భగీరథ’ పైపులు వచ్చాయ్!

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం పనుల్లో భాగంగా భారీ వాహనాల్లో పైపులను శనివారం తీసుకొచ్చారు. పట్టణ శివారులో నిర్మిస్తున్న భగీరథ సంప్‌హౌస్, ఫిల్టర్ బావుల నుంచి పలు గ్రామాలకు పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరుతో తయారు చేసిన హెచ్‌డీ పైపులను సుమారు 40 వాహనాల్లో ఈ ప్రాంతానికి తీసుకొచ్చారు.

-కొడంగల్

పేద దళితులకు భూ పట్టాలు ఇవ్వాలి

మంచాల(ఇబ్రహీంపట్నం): పేదలు సాగు చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగన్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి ఎక్కడ ఇచ్చారో నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ సర్వే పేరుతో పేదలు సాగు చేస్తున్న భూములను లాక్కోవాలని కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు స్వామి, గోపాల్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న జగన్

లక్షా 20వేల ఖాళీలను భర్తీ చేయాలి

- తెలంగాణలో తుగ్లక్ పాలన
- నిరుద్యోగులకు తీరని అన్యాయం
- టీఆర్ఎస్ కోసమే కొత్త జిల్లాలు
- ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి మండిపాటు



మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

కొడంగల్: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎనుమల రేవంత్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన పట్టణంలోని తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. టీఆర్ఎస్ రాజకీయ అవసరాల కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారని విమర్శించారు. కేసీఆర్ తుగ్లక్ పాలనను తలపిస్తున్నారని, దీంతో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్షా 20వేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన 31 జిల్లాల పరిధిలో నియామకాలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్ల 31 జిల్లాలకు అధికారిక గుర్తింపు రావడం లేదన్నారు. తెలంగాణలో నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని తాను గతంలో అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించినట్లు ఆయన గుర్తు చేశారు. జిల్లాల విభజన పారదర్శకంగా జరగలేదని వాపోయారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలంటే సాంకేతిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కేసీఆర్ ఉద్యోగ ప్రకటనలు చేసి వెంటనే తన వాళ్లతో కోర్టుల్లో కేసులు వేయించి నియామక ప్రక్రియ జరుగకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో అధికారం ఉందన్నారు. పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ఎంపీ జితేందర్‌రెడ్డి పైరవీలకు ఎక్కువ.. పరిపాలనకు తక్కువని విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కేసీఆర్ చేస్తున్న మోసాలను గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీపీ భాన్‌సింగ్, టీడీపీ రాష్ట్ర నాయకుడు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్‌యూసూఫ్, ప్రశాంత్, హన్మంత్ రెడ్డి ఉన్నారు.

గురుకుల పాఠశాల కోసం భూసర్వే



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

బొంరాస్‌పేట(కొడంగల్): సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ఆదేశాల మేరకు మండలంలోని బురాన్‌పూర్ గురుకుల బాలికల పాఠశాల నిర్మాణానికి భూ సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 9న సబ్‌కలెక్టర్ స్థల పరిశీలన చేసి సర్వే కోసం స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శనివారం మండల సర్వేయర్ మల్లేశ్ గ్రామ శివారులోని చెరువు ముందలి తండా వైపు ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. సర్వే నంబరు 254లో ఉన్న విస్తీర్ణం 46.15 భూమిని సర్వే చేశారు. పాఠశాలకు కావల్సిన స్థలాన్ని పరిశీలించి, ఇందుకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను విచారణ చేశారు. నివేదిక ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.

ముమ్మరంగా మీజిల్స్ టీకాలు

జిల్లా మాస్ మీడియా అధికారి చంద్రయ్య

బంట్వారం(వికారాబాద్): జిల్లా పరిధిలోని ఆయా గ్రామాల్లో ముమ్మరంగా మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా మాస్ మీడియా అధికారి చంద్రయ్య తెలిపారు. శనివారం మండల పరిధిలోని రొంపల్లిలో నిర్వహించిన క్యాంపును ఆయన సందర్శించి మాట్లాడారు. పిల్లలందరికీ విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని చెప్పారు. మీజిల్స్, రుబెల్లా టీకాలతో తట్టు, వైరల్ ఇన్‌ఫెక్షన్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ద్వారా దేశ వ్యాప్తంగా దశలవారీగా మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇప్పటివరకు మండల పరిధిలో 2,500 మంది పిల్లలకు వ్యాక్సినేషన్ చేసినట్లు వివరించారు. ఐదు వారాల్లో వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. డాక్టర్ సుధీర్‌కుమార్, సీహెచ్‌ఓ నర్సింగ్‌రావ్ ,హెల్త్ ఎడ్యుకేటర్ విమల, వైద్య సిబ్బంది ఉన్నారు.



శిబిరాన్ని పరిశీలిస్తున్న చంద్రయ్య

డ్రంకెన్ డ్రైవ్ చేస్తే చర్యలు

ధారూరు(వికారాబాద్): మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఎస్‌ఐ సంతోష్‌కుమార్ హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి రూ. 2 వేల చొప్పున వికారాబాద్ కోర్టు జరిమానా విధించిందని ఆయన శనివారం చెప్పారు. డ్రంకెన్ డ్రైవ్‌తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. నిత్యం తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు.

లారీ, కారు ఢీ: ఇద్దరికి గాయాలు

బొంరాస్‌పేట(కొడంగల్): లారీ, కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని అంతర్‌రాష్ట్ర రహదారిపై పూల్యానాయక్ తండా సమీపంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం సులాయిపేటకు చెందిన కొందరు కారులో గుల్బర్గా నుంచి చిలుకూరు బాలాజీ టెంపుల్‌కు కారు(కేఏ 32ఎం 8643)లో వస్తున్నారు. ఈక్రమంలో మండల పరిధిలోని పూల్యానాయక్ తండా సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ (ఏపీ29టీఏ 7473) మరో వాహనాన్ని తప్పించబోయింది. దీంతో లారీ, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ఉన్న విజయ్‌కుమార్, యామిని గాయపడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో పరిగి ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నయోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు.



ఘటనా స్థలంలో లారీ, కారు

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు



పరిగిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు



విద్యార్థులకు షీటీంపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ అశ్ఫక్

- పరిగిలో విద్యార్థులతో కలిసి పోలీసుల ర్యాలీ
- షీ టీంపై అవగాహన

పరిగి: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అశ్ఫక్ హెచ్చరించారు. శనివారం పట్టణంలో పోలీసులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల విద్యార్థులకు షీటీంపై అవగాహన కల్పించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీఎస్పీ చెప్పారు. షీటీంల ద్వారా కాలేజీలు, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో మఫ్టీలో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థులను ఎవరైనా ర్యాగింగ్ చేసినా, అసభ్యకరంగా ప్రవర్తించినా వెంటనే పోలీసులకు 181 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని డీఎస్పీ అశ్ఫక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగేశ్వర్‌రావ్, ఎస్‌ఐ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు ప్రభుత్వం అండ

వయోవృద్ధుల జిల్లా సంక్షేమాధికారి జ్యోత్స్న



వికారాబాద్ అర్బన్:

వయోవృద్ధులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వయోవృద్ధుల జిల్లా సంక్షేమాధికారి జ్యోత్స్న తెలిపారు. వృద్ధులకు ఇబ్బందులు తలెత్తితే స్థానిక ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్తే న్యాయం జరిగేలా చూస్తారని ఆమె చెప్పారు. సోమవారం సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా ఆమె తెలిపిన మరిన్ని వివరాలు.. ఆమె మాటల్లోనే...

భారతీయ కుటుంబ వ్యవస్థలో ఒకప్పుడు పెద్ద లకు ఎంతో గౌరవం ఉండేంది. కుటుంబ పెద్దలే నిర్ణయాత్మక శక్తులుగా ఉండేవారు. పిల్లలు కూడా పెద్దలకు సేవ చేయడం, వానికి గౌరవించడం బాధ్యతగా భావించేవారు. తమ సంపాదనను సైతం ఇంటి పెద్దకు ఇచ్చి.. వ్యక్తిగత ఆస్తిగా కాకుండా కుటుంబ ఉమ్మడి ఆస్తిగా పరిగణించే వారు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే ముందు పెద్దల సలహాలు పాటించేవారు. అయితే, దశాబ్ద కాలంగా సంభవించిన సామాజిక, ఆర్థిక మార్పుల వల్ల ఈ భావనలు క్రమేపి తగ్గాయి. భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తుండటంతో పాటు వలసలు పెరగడం, ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం తదితర పరిణామాల వల్ల పెద్దలతో కుటుంబ సభ్యులకు సాన్నిహిత్యం తగ్గింది. అంతేకాకుండా పిల్లలకు పెద్దల పాధ్యాన్యం తెలియకుండా పోయింది. ఇదే సమయంలో 1947లో 32 ఏళ్లుగా ఉన్న మనిషి సగటు ఆయుష్షు.. 2001 నాటికి 67 ఏళ్లకు పెరిగింది. ఈ కారణాల వల్ల పెద్దవారు నిర్ల క్ష్యానికి గురవుతూ వచ్చారు. వయోవృద్ధుల్లో కొందరి పరిస్థితి బాగానే ఉన్నా.. చాలా వృద్ధులు తమ పిల్లల నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురై ఒంటరి తనం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. జీవిత భాగస్వామిని కోల్పోయి.. పిల్లలు లేని వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

వృద్ధుల పోషణ బాధ్యత

సంతానం లేని వయోవృద్ధుల పోషణ బాధ్యత చట్టపరంగా వారి బంధువులపై ఉంటుంది. తల్లిదండ్రుల సంరక్షణ చేపట్టే నియమంపై వారి ఆస్తిని తమ పేర బదలాయించుకొని.. ఆపై నియమాన్ని ఉల్లంఘిస్తే సదరు ఆస్తిని తల్లిదండ్రులు తిరిగి స్వాధీనం చేసుకునే వీలుంది. సెక్షన్–23 ప్రకారం ఈ చట్టం అమలులోకి వచ్చిన తేదీ తర్వాత.. సంరక్షణ బాధ్యత తీసుకునే నియమంతో వృద్ధులకు సంబంధించిన ఆస్తిని బదలాయించిన సందర్భంలో సదరు బంధువులు, లేదా పిల్లలు వారిపై నిర్లక్ష్యం చూపితే.. దానిని మోసం లేదా బలవంతంగా లాక్కొవడం తదితర నేరాల కింద పరిగణించి ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవచ్చు. ఇలాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా న్యాయ సహాయం పొందే వీలుంది.

ఊతకర్ర



ఆప్యాయత.. అనురాగం.. అనుబంధం.. అందనంత దూరం!

చిన్ననాడు గోరు ముద్దలు తినిపిస్తూ గుండెలకు హత్తుకుని పెంచిన కన్నతల్లి.. బుడిబుడి అడుగులు వేస్తున్న కొడుకును తన వేలిని అందించి జాగ్రత్తగా అడుగులు వేయించిన తండ్రి.. వయసు మీరిన తర్వాత తల్లిని, తండ్రిని వదిలించుకుని అందనంత దూరంగా వెళ్లిపోతున్న ఘటనలు ఎన్నెన్నో.. వృద్ధులను కొందరు భారంగా భావిస్తుండగా, మరికొందరు ఓల్డేజ్ హోంలలో చేర్చి చేతులు దులుపుకుంటున్నారు. అందరూ కాకపోయినా కొందరు మాత్రం తల్లిదండ్రులను బాగానే చూసుకుంటున్నారు. వృద్ధాప్యంలో భారంగా బతుకీడుస్తున్న వాళ్లు కోకొల్లలుగా ఉన్నారు. సీనియర్ సిటిజన్స్ డేను పురస్కరించుకుని సాక్షి ప్రత్యేక కథనం..

తాండూరు టౌన్ :

జనాభా లెక్కల ప్రకారం దేశంలో 10 కోట్ల మంది వృద్ధులు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఎక్కువ శాతం వృద్ధులు భారంగా గడుపుతున్నట్లు తెలుస్తున్నది. అనేక మంది ఓల్డేజ్ హోంలలో గడుపుతూ రోజులు లెక్క పెడుతున్నారు. ప్రేమ, అనురాగం, ఆప్యాయతలకు నోచుకోకుండా దుర్భరంగా గడుపుతున్నారు. చాలీ చాలని పింఛనుతో ఒక పూట తింటూ మరో పూట పస్తులుంటున్న వృద్ధులు నేడు సమాజంలో ఎంతో మంది ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ రిటైర్డ్ అయిన కొందరు మనుమలు, మనుమరాళ్లతో ఆప్యాయంగా గడుపుతుండగా, మరి కొందరి పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటున్నది. కొడుకులను, కూతుళ్లను ఉన్నత చదువులు చదివించి విదేశాలకు పంపిన తల్లిదండ్రులు సైతం చరమాంకంలో వారి ఆప్యాయతలకు నోచుకోలేక పోతున్నారు.

సాధక బాధకాలకు వేదిక..

ఈ క్రమంలోనే కొందరు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు కలిసి ఓ అసోసియేషన్‌ను ఏర్పాటుచేసుకుని రోజూ నాలుగు గంటల పాటు ఒక దగ్గర చేరి సాధక బాధకాలను, సమాజ పరిస్థితులను చర్చించుకుంటూ కాలాన్ని వెళ్లదీస్తున్నారు. తాండూరులో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పేరుతో 1965లో ఓ అసోసియేషన్‌ను ఏర్పాటుచేసుకున్నారు. అతి తక్కువ మందితో ప్రారంభమైన ఈ అసోసియేషన్ నేడు 900 మందితో కొనసాగుతున్నది. సొంతంగా ఓ భవనాన్ని నిర్మించుకుని రోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సమావేశమవుతారు. కబుర్లతో పాటు అనేక సామాజిక అంశాలను చర్చిస్తూ కాలక్షేపం చేస్తుంటారు. తమకు వచ్చే పింఛనుతో జీవనం సాగిస్తూ కుటుంబసభ్యులతో గడుపుతున్నారు. అయితే కేవలం కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేయడమే కాంకుండా, ఏటా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తుంటారు. స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. ప్రతి ఏటా డిసెంబర్ 17వ తేదీన పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతుంటారు.



రవాణా సౌకర్యాల్లో రాయితీ :

అరవై ఏళ్లు దాటిన వృద్ధులకు బస్సు, రైలు ప్రయాణాల్లో ప్రభుత్వం రాయితీ అందిస్తున్నది. సుమారు 40 శాతం మేరకు వారి ప్రయాణ చార్జీల్లో డిస్కౌంట్ ఇస్తున్నారు. ఇందుకు వారు ఏదైనా గుర్తింపు కార్డును చూపితే సరిపోతుంది.

బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ పెంపుదల :


బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన సొమ్ముకు సాధారణ వ్యక్తులకు ఇచ్చే వడ్డీ కంటే, వృద్ధులు డిపాజిట్ చేసిన సొమ్ముపై 0.5శాతం వడ్డీని ఎక్కువగా చెల్లిస్తున్నారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగులు తీసుకునే లోనుపై వడ్డీని కొంత మేరకు తగ్గిస్తున్నారు. అంతేకాకుండా పెన్షన్ తీసుకునే సొమ్ముపై 18 నెలల మొత్తం వరకు లోనుగా బ్యాంకులు అందజేస్తున్నారు. లోను డబ్బును 76 సంవత్సరాల వయసు వచ్చే లోగా వారు తీర్చాల్సి ఉంటుంది.

హెల్త్‌కార్డు సౌకర్యం :

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం హెల్త్ కార్డు సౌకర్యం కల్పిస్తున్నది. దంత, నేత్ర, ఆర్థో, న్యూరో తదితర జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్సలు అందజేస్తున్నారు. అయితే వీటి సౌకర్యాన్ని మరింతగా పెంచాలని పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు.

రేపు సీనియర్ సిటిజన్స్ డే

వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి



ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డు వినియోగం అంతంత మాత్రంగానే ఉన్నది. కేవలం దంత, నేత్ర పరీక్షలకు ఎక్కువగా ఉపయోగపడుతున్నప్పటికీ ఖర్చుతో కూడిన ఆర్థో, న్యూరో పరీక్షలు, చికిత్సల వంటి సేవలు అందడం లేవు. హైదరాబాద్‌లో ఉన్న వెల్‌నెస్ సెంటర్‌కు ఒక రోజు ముందుగా వెళ్లి పరీక్షలు చేయించుకోవాల్సి వస్తున్నది. ఎక్కువ మంది రోగులు ఉంటే ఆరోజు అపాయింట్‌మెంట్ దొరకక ఇబ్బందులు పడుతున్నాం. తప్పనిసరి పరిస్థితుల్లో రూ. 10వేల వరకు ప్రైవేటు ఆసుపత్రిల్లో ఖర్చు పెట్టి పరీక్షలు చేయించుకుంటున్నాం. ప్రభుత్వం వెంటనే వెల్‌నెస్ సెంటర్‌ను తాండూరులో ఏర్పాటుచేయాలి.

– రాజరత్నం, రిటైర్డ్ ఉద్యోగి

మరిన్ని సేవలు అందించాలి



రిటైర్డ్ ఉద్యోగులకు తప్పనిసరి పరిస్థితిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కాస్త ఖర్చు తప్పదు. ఏదైనా బ్యాంకులో లోను తీసుకోవాలంటే కేవలం రూ. లక్ష వరకు మాత్రమే ఇస్తున్నారు. మరింత రుణ సదుపాయం కల్పిస్తే బాగుంటుంది. ప్రస్తుతం బస్సుల్లో, రైళ్లలో పలు రాయితీలు అందిస్తున్నా, వాటిని మరింత సౌకర్యవంతంగా అందేలా చూడాలి.

– పద్మనాభరావు, కోశాధికారి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, తాండూరు

అన్ని రకాలుగా ఆదుకోవాలి



ఆసరా లేని వృద్ధులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను చిత్ర హింసలకు గురిచేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం ఇస్తున్న వృద్ధాప్య పింఛనుతో పాటు వారికి సంక్షేమ పథకాలను కల్పించాలి. ఒంటరిగా ఉంటున్న వృద్ధుల బాగోగులను ప్రభుత్వం పట్టించుకోవాలి. రిటైర్డ్ ఉద్యోగులకు నూతన పీఆర్‌సీ ప్రకారం పింఛన్ అందజేయాలి.

– జొన్నల బస్వరాజ్, ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, తాండూరు

అంతా కలుషిత ఆహారమే..



కలుషిత ఆహారాన్ని భుజిస్తూ అనారోగ్యం పాలవుతున్న మనుషుల ఆయుష్షు తగ్గిపోతున్నది. నాటి కాలంలో మేము భుజించిన ఆహారం స్వచ్ఛమైనది. ఎలాంటి కల్తీ లేకుండా ఉండేది. ఇప్పుడు అన్నీ కలుషితమవుతున్నాయి. దీంతో నేటి యువత తొందరగా దృఢత్వాన్ని కోల్పోతున్నారు. నేను నేటికీ బజారుకు వెళ్లాలంటే సైకిల్‌పైనే వెళ్తాను. మా చిన్న తనంలో ఎంత దూరమైనా కాలినడకన వెళ్లే వాళ్లం. తర్వాత వచ్చిన సైకిళ్లను వినియోగించాం. ఇప్పటికీ వాటిని వినియోగిస్తున్నాం.

– చిలువేరు వెంకటనారాయణ, వస్త్రాల వ్యాపారి, తాండూరు

ఆరోగ్యంపై అలక్ష్యం వద్దు



వృద్ధాప్యంలో మోకాళ్లు, కీళ్ల నొప్పులు వేధిస్తుంటాయి. అలాగే బీపీ, షుగర్ స్థాయిల్లో తీవ్ర మార్పులు సంభవిస్తాయి. ఇందుకు వృద్ధులు బరువు పెరగకుండా చూసుకోవాలి. ఇప్పటికే అధిక బరువును కలిగి ఉంటే బరువు తగ్గించుకోవాలి. ఆకుకూరలు, రొట్టెలు, ఫలాలు బాగా తీసుకోవాలి. నూనె పదార్థాలు తీసుకోరాదు. మందులను క్రమం తప్పకుండా ఉపయోగిస్తూ ఉండాలి.

– డాక్టర్ సమీవుల్లా, జిల్లా ప్రభుత్వాసుపత్రి, తాండూరు

పెద్దల కోసం ప్రత్యేక చట్టం

తాండూరు టౌన్: వయోవృద్ధులకు సంరక్షణ కల్పించే ఉద్దేశంతో తల్లిదండ్రులు , వృద్ధులకు అవసరమైన పోషణ కల్పించేందుకు, తత్సంబంధ చర్యలను వేగంగా చేపట్టేందుకు వీలైన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.

చట్టం పేరు: తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, సంక్షేమం చట్టం–2007

ఏఏ రాష్ట్రాలకు వర్తింపు: జమ్మూకశ్మీర్ రాష్ట్రం మినహా దేశంలోని ఉన్నవారికి, విదేశాల్లో నివసించే భారత పౌరులకు వర్తిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో 2008వ సంత్సరం ఏప్రిల్ 28వ తేదీ నుంచి ఈ చట్టం అమలవుతోంది.

చట్టంలోని అంశాలు: తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, వృద్ధాశ్రమాల స్థాపన, ఆరోగ్య సంరక్షణ, జీవిత.. ఆస్తుల రక్షణ, నేరాలు.

అర్హత: దేశంలో లేదా ఇతర దేశాల్లో నివసించే 60 సంవత్సరాలు పైబడిన భారతీయ పౌరులు అర్హులు.

తల్లిదండ్రులు: తల్లి లేదా తండ్రి, దత్తత/సవతి తండ్రి లేదా తల్లి, సీనియర్ సిటిజన్స్

పిల్లలు: మైనార్టీ దాటిన కుమారుడు/కుమార్తె, మనుమరాలు/మనుమడు.

బంధువులు: వృద్ధుల ఆస్తిని కలిగి ఉన్నవారు/వారసత్వంగా పొందనున్నవారు బంధువులుగా పిలుస్తారు.

ఇతర సందేహాలకు సమాధానాలు:

1. చట్టంలో పేర్కొన్న ప్రకారం ఆస్తి అంటే ఏమిటి?

జ: ఏ రకమైన ఆస్తి హక్కు అయినా స్థిర లేదా చర, వారసత్వ లేదా స్వార్జిత, గ్రహ్యక, అగ్రహ్యక ఆస్తులు వాటిని ఆశ్రయించి ఉండే హక్కులుంటే ఆస్తి అంటారు.

2. ఈ చట్టం కింద పోషణ ఖర్చును ఎవరు అడగవచ్చు?

జ: సొంత సంపాదనలో తమను తాము పోషించుకోలేని వృద్ధులు/తల్లిదండ్రులు తమ పిల్లలను పోషణ గురించి అడగవచ్చు. సొంత సంపాదనతో తమను తాము పోషించుకోలేని సంతానం లేని వృద్ధులు వారి బంధువులను పోషణ గురించి అడగవచ్చు.

3. ఎంత వరకు ఖర్చులు ఆశించవచ్చు?

జ: పోషణ ఖర్చు అంటే ఆహారం, దుస్తులు, నివాసం, వైద్య సహాయం, చికిత్సలకు అవసరమైన మొత్తం నెలకు రూ.10 వేలకు మించకుండా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మొత్తాన్ని పోషణ నిమిత్తం వృద్ధులకు ఇవ్వాల్సిందిగా ట్రిబ్యునల్ ఆదేశించవచ్చు.

4. పోషణకు అర్హులెవరు?

జ: తమ సంపాదన ద్వారా ఆస్తుల ద్వారా తమను తాము పోషించుకోలేని తల్లిదండ్రులు, అమ్మమ్మ, నాయనమ్మ, తాతలు, వయోవృద్ధులు, పిల్లలు లేదా బంధువులను పోషణ గురించి అడగవచ్చు.

5. వృద్ధుల పోషణ బాధ్యత ఎవరిది?

జ: తల్లిదండ్రులు, సంతానం లేని వయోవృద్ధుల కోసం చట్టం పేర్కొన్న పిల్లలు, బంధువులకు బాధ్యత ఉంటుంది.

6. ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి?

జ: సంబంధిత ట్రిబ్యునల్స్‌కు సంబంధించిన రెవెన్యూ డివిజినల్ అధికారి లేదా సహాయ సంచాలకులు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలో దరఖాస్తు చేసుకోవాలి.



పోషణ ఖర్చుల దరఖాస్తులో ఏముంటుంది?

చట్టంలోని సెక్షన్4(1) నియమం కింద నమూనా (ఏ)లో ఎవరి నుంచి పోషణ ఖర్చులను కోరుతున్నారో? వారి పేరు, పూర్తి వివరాలు, చిరునామా పేర్కొంటూ సదురు వృద్ధులు లేదా తల్లిదండ్రులు ట్రిబ్యునల్‌కు వ్యవహారిక భాషలో దరఖాస్తు చేసుకోవాలి. ఒకవేళ ఒకరు కంటే ఎక్కువ మంచి పిల్లలు లేదా బంధువులు ఉంటే వారి సంపాదన స్థాయిని అనుసరించి, వారిలో ఒకరు లేదా అందరి నుంచి పోషణ ఖర్చులను కోరవచ్చు. తల్లిదండ్రులు లేదా వృద్ధులు ఎక్కడ జీవిస్తున్నారో? ఆ జిల్లాలో పిల్లలు లేదా బంధువులకు వ్యతిరేకంగా కేసు, లావాదేవీలు ప్రారంభించవచ్చు.

ఈ రకమైన దరఖాస్తు తయారు చేయడం దరఖాస్తుదారుడికి సాధ్యం కానప్పుడు వారి తరపున వారు నియమించిన మరెవరైనా లేదా ఏదైనా స్వచ్ఛంద సంస్థ దరఖాస్తు చేయవచ్చు. లేదా ట్రిబ్యునల్ సుమోటో కేసుగా స్వీకరించవచ్చు. దరఖాస్తు స్వీకరించిన ట్రిబ్యునల్.. పిల్లలకు నోటీసులు పంపించి, వాదనలు చేపట్టి, సాక్ష్యాలు సేకరించి పోషణ ఖర్చు చెల్లింపునకు ఆదేశిస్తుంది. కేసు పునఃపరిశీలనకు ట్రిబ్యునల్ ఆదేశించవచ్చు లేదా పోషణ ఖర్చుల కోసం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయవచ్చు. సరైన కారణం లేకుండా పిల్లలు లేదా బంధువులు ట్రిబ్యునల్ ఆదేశించినట్టు పోషణ ఖర్చులు ఇవ్వావల్సిన తేదీ నుంచి మూడు నెలల పాటు ఇవ్వకపోతే సదరు వృద్ధులు లేదా తల్లిదండ్రులు తిరిగి ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు. ఈ సందర్భంలో సదరు పిల్లలు లేదా బంధువులకు జరిమానా లేదా నెల రోజులు లేదా ఖర్చులు చెల్లించే కాలం వరకు ఏది తక్కువైతే అన్నిరోజుల శిక్షను ట్రిబ్యునల్ విధిస్తుంది.

సెక్షన్ 24 ప్రకారం వృద్ధుల సంరక్షణ చేపట్టే బాధ్యులెవరైనా అందుకు విరుద్ధంగా, వారిని శాశ్వతంగా వదిలించుకునే ఉద్దేశంతో వృద్ధులను ఏదైనా ప్రదేశంలో వదిలితే సదరు వ్యక్తులకు మూడు నెలల పాటు జైలు లేదా రూ.5 వేల జరిమానా లేదా రెండూ అమలయ్యేలా శిక్ష పడొచ్చు.

నిబంధనలతో కూడిన ఆస్తి బదలాయింపు

మరో ముఖ్యమైన అంశం.. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత కాలంలో తల్లిదండ్రుల సంరక్షణ చేపట్టే నియమంపై, వారి ఆస్తిని తమపేర బదలాయించుకొని తర్వాత ఉల్లంఘిస్తే.. సదరు ఆస్తిని తల్లిదండ్రులు తిరిగి స్వాధీనం చేసుకునే వీలుంది. సెక్షన్–23 ప్రకారం ఈ చట్టం అమలులోకి వచ్చిన తేదీ తర్వాత వృద్ధులు లేదా తల్లిదండ్రులు వారి బంధువులు లేదా పిల్లల పేరిట.. వారి సంరక్షణ బాధ్యతను తీసుకునే నియమంతో వారికి సంబంధించిన ఆస్తిని బదలాయించిన సందర్భంలో బంధువులు లేదా పిల్లలు వారిపై నిర్లక్ష్యం చూపితే మోసం లేదా బలవంతంగా లాక్కొవడం తదితర నేరాల కింద పరిగణించి ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు.

అరవైలోనూ ఆనందంగా..

వికారాబాద్ అర్బన్:

మార్కెట్లో ప్రస్తుతం దొరుకుతున్న ఆహార పదార్థాలు పూర్తిగా మందులతో తయారవుతుండటమేకాక.. నకిలీ తినుబండారాలే అధికంగా ఉంటున్నాయి. వాటిని తింటున్న మనమంతా చిన్న వయసులోనే రకరకాల రోగాల బారిన పడుతున్నాం. కొందరు నిత్య వ్యయామంతో, నడకతో నవజీవనం పొందుతుంటారు. ఇలాంటి కోవకు చెందిన వ్యక్తి నతానియల్ తాతయ్య. వికారాబాద్ పట్టణానికి చెందిన నతానియల్ బ్యాంక్ ఉద్యోగిగా 35 సంవత్సరాలు పనిచేశారు. ఇప్పుడు ఆయన వయస్సు 65 సంవత్సరాలు. ఈ వయస్సులోనూ ఆయనకు బీపీ, షుగర్ వంటివి లేవు. అరవై పదుల్లో కూడా ఆయన 16ఏళ్ల కుర్రాళ్లలా పరుగెడుతారు. 30 ఏళ్ల వయస్సు ఉన్న వాళ్లు ఆయనతో పోటీ పడి నడవలేక పోతున్నారు. రోజుకు సుమారు 10 కి.మీటర్ల మేర వాకింగ్, చిన్నగా జాగింగ్ చేస్తేగాని ఆయన మనస్సు కుదటపడదట. వాకింగ్, జాగింగ్ చేస్తున్న సమయంలో కుర్రాళ్లను పరిగెత్తిస్తుంటారు. ఆయన ఇంట్లో రెండు బైకులు, కారు ఉన్నా.. ఆయన బయటికి వెళ్లేటప్పుడు సైకిలపైనే వెళుతుంటారు. 35 సంవత్సరాలుగా పట్టణంలో ఎక్కడికి వెళ్లినా సైకిల్ మీదనే ఆయన ప్రయాణం. సైకిల్ తొక్కడంతోనే తాను ఇంత ఆరోగ్యంగా ఉన్నట్లు చెబుతారు నతానియల్. ఈ వయసులో ఇలా పరుగెడుతూ, సైకిల్ తొక్కుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వయసుతో పనిలేకుండా రోజుకు కొంత సమయం పరుగెత్తడం, సైకిల్ వంటివి తొక్కితే ఎలాంటి రోగాలు రావని అంటున్నారు నతానియల్.



సైకిల్‌పై మైదానానికి వచ్చిన నతానియల్

సిద్ధులు తపస్సు చేసిన సిద్ధనొంపు

కొడంగల్: పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఉన్న సిద్ధనొంపు ఆలయానికి చారిత్రక ప్రాశస్త్యం ఉంది. సిద్ధులు తపస్సు చేసిన ప్రాంతంగా పేరుగాంచింది. ఈ పుణ్య స్థలంలో శ్రావణమాసం ఆఖరి శనివారం రోజూ వేలాదిమంది భక్తులు పూజలు చేస్తారు. కొడంగల్, బూల్కాపూర్ గ్రామాలకు చెందిన భక్తులు అన్నదానం చేశారు. పురోహితుడు వెంకుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సిద్ధనొంపు ఆలయంలో శనివారం భక్తులతో కిటకిటలాడింది.



పాటలు పాడుతున్న భక్తులు

రోడ్డు సైడ్ డబ్బాల తొలగింపు



పరిగిలో తొలగిస్తున్న అక్రమ నిర్మాణాలు, డబ్బాలు..



పరిగిలో డబ్బాలు తొలగించే చోట పరిస్థితి ఉద్రిక్తంగా మారటంతో గుమిగూడిన ప్రజలు..

- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం
- నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు

పరిగి: కలెక్టర్ ఆదేశాలతో పోలీసుల సహకారంతో పరిగిలోని ప్రభుత్వ ఆస్పత్రి రోడ్డుకు ఇరు పక్కలా ఉన్న ఎనిమిది డబ్బాలు, నిర్మాణాలను ఉద్రిక్తత, నాటకీయ పరిణామాల మధ్య శనివారం తొలగించారు. పరిగి ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డీ జయరామ్, ఆర్‌ఐ కిరణ్, పంచాయతీ ఈఓ అశోక్ దగ్గరుండి ఈ తొలగింపును పర్యవేక్షించారు. డబ్బాలు తొలగించే సమయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టీకొట్టు నిర్వహించే ఓ మహిళ కిరోసిన్ పోసుకుంటానని పరిగెత్తింది. సుమారు గంట వరకు సదరు మహిళ, ఇతర బాధితులు పంచాయతీ సిబ్బంది, అధికారులతో వాగ్వాదానికి దిగారు. కిరోసిన్ పోసుకుని తగలబెట్టుకుంటానని హల్‌చల్ చేసిన మహిళలను పోలీసులు వారించారు.



కిరోసిన్ పోసుకునేందుకు యత్నించిన మహిళను అడ్డుకుంటున్న పోలీసులు, జీపీ సిబ్బంది

అన్నీ తొలగించండి

అక్రమ నిర్మాణాలు, డబ్బాలన్నింటినీ తొలగించాలని పలువురు నాయకులు, బాధితులు డిమాండ్ చేశారు. పరిగిలోని గంజ్ రోడ్డులో ఉన్న వందలాది డబ్బాలు అనుమతులు లేకుండా రోడ్డు స్థలంలోనే ఉన్నాయని, వాటిని కూడా తొలగించాలన్నారు. వివేకానంద చౌరస్తాలో ఉన్న మటన్ షాపులు, కూరగాయల దుకాణాలను సైతం తొలగించాలన్నారు. అనంతరం బాధితులు, నాయకులు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. తహసీల్దార్ అందుబాటులో లేక పోవడంతో డిప్యూటీ తహసీల్దార్‌తో మాట్లాడారు. డబ్బాల తొలగింపు ప్రక్రియ నిలిపేయాలని కోరారు. రెండుసార్లు నోటీసులు ఇచ్చినా స్పందించనందునే తొలగిస్తున్నామని ఈఓపీఆర్‌డీ జయరామ్ తెలిపారు. సోమవారం లోపు తొలగించుకోవాలని లేదంటే జేసీబీతో మంగళవారం తొలగిస్తామని చెప్పారు. ఇదే సమయంలో గంజ్‌రోడ్డు, వివేకానంద చౌరస్తాలో ఉన్న అక్రమ డబ్బాలు, దుకాణాలకు నోటీసులు ఇవ్వాలని పంచాయతీ ఈఓ అశోక్‌ను ఆదేశించారు.

నాట్య సంగమం



శిల్పారామంలో శనివారం ప్రదర్శించిన భరతనాట్యం, కథక్, కూచిపూడి నృత్యాలు అలరించాయి. బెంగళూర్‌కు చెందిన భరతనాట్య కళాకారిణి శ్రీరంజని ఉమేశ్, కథక్ నృత్యకారిణి అక్షితా అమీన్, కూచిపూడి కళాకారుడు వెంకపటి లక్ష్మణ్‌కుమార్ తమదైన ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు.

- సాక్షి, హైదరాబాద్

ధారూరు మార్కెట్‌కు కొత్త పెసర్ల రాక

ధారూరు(వికారాబాద్): ధారూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు శనివారం కొత్త పెసర్లు వచ్చాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ రాజునాయక్, కార్యదర్శి దూండానాయక్ పెసర్ల బీట్లను ప్రారంభించారు. అనంతరం వారు పెసర బస్తాలను తూకాలు వేశారు. బీట్లలో రైతులు తీసుకొచ్చిన పెసర్లు క్వింటాల్‌కు గరిష్టంగా రూ.4,700, కనిష్టంగా రూ.4,300 ధర పలికింది. మార్కెట్‌కు కొత్త పెసర్లు 27.50 క్వింటాళ్లు వచ్చాయి. పసుపు 25.20 క్వింటాళ్లు రాగా కింట్వాల్‌కు రూ.5,400 నుంచి రూ.6,800 వరకు విక్రయించారు.



కొత్త పెసర్లను తూకం వేస్తున్న చైర్మన్ రాజునాయక్

పూజలందుకొన్న శనైశ్చరుడు



సప్త వృక్షాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

మోమిన్‌పేట(వికారాబాద్): శనివారం శని త్రయోదశి కావడంతో భక్తిశ్రద్ధలతో శనైశ్చరస్వామిని భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారికి అత్యంత ప్రీతిప్రదమైన రోజున నల్లని నువ్వుల నూనె, నల్లని దుస్తులతో ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు చేయడం శుభప్రదమని భక్తుల విశ్వాసం. చాలామంది భక్తులు శనివారం ఏన్కతలలోని శనైశ్చరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న హోమగుండం, సప్తవృక్షాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. సప్తమందిరాలు, నర్మదామాత, నవగ్రహాలను దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ అధికారులు తాగునీరు, పులిహోర, అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు.

దోమల నివారణపై అవగాహన

- పుట్టకుండా అడ్డుకుందాం
- పుట్టినా కుట్టకుండా చర్యలు తీసుకుందాం
- జిల్లా మలేరియా అధికారి గంగప్ప
- దోమల నివారణకు టీమ్‌పాస్ పిచికారీ

పరిగి: సాధ్యమైనంత వరకు దోమ పుట్టకుండా అడ్డుకుందామని.. ఒకవేళ పుట్టినా.. అది కుట్టకుండా ప్రత్యేక చర్యలు తీసుకునే కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా మలేరియా అధికారి గంగప్ప అన్నారు. స్థానిక సర్పంచ్ విజయమాలతో కలిసి పరిగిలోని శాంతినగర్ తదితర కాలనీల్లో ఆయన శనివారం పర్యటించారు. మురుగు నీటి గుంతలు పరిశీలించారు. దోమల నివారణపై ఆ కాలనీవాసులకు అవగాహన కల్పించారు. టీమ్ పాస్ మందును పిచికారి చేయించారు. అనంతరం పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్‌ను మలేరియా వ్యతిరేక మాసంగా, జూలైని డెంగీ వ్యతిరేక మాసంగా పాటిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సాధ్యమైనంత వరకు దోమ లార్వా నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దోమలు పెరిగే ప్రదేశాలే టార్గెట్‌గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా దోమల ఉత్పత్తిని అడ్డుకోవడం.. ఎక్కడైనా ఉత్పత్తి అయితే వాటి నివారణకు చర్యలు చేపట్టడం.. కుట్టకుండా జాగ్రత్త పడడం ఎంతో అవసరమన్నారు. క్యూలెక్స్ దోమ ఎక్కువగా మురుగు నీటిపై ఉంటుందని, దీని ద్వారా మెదడు వాపు, బోధకాలు వస్తాయని తెలిపారు. ఎనాపిల్స్ దోమ మంచినీటిలో వృద్ధి చెందుతుందని, ఇది కుడితే మలేరియా వ్యాధిబారిన పడతామని అన్నారు. ఎడిస్ దోమ మంచినీటిలో పెరుగుతుందని, దీంతో డెంగీ, చికున్ గున్యా, అతి ప్రమాదకరమైన జాకీ జ్వరం వస్తాయని తెలిపారు. ప్రతీ శుక్రవారం పొడిదినంగా పాటించడం, దోమ జీవిత చక్రాన్ని బ్రేక్ చేయడం, టీమిపాస్‌ను పిచికారి చేయడం తదితర కార్యక్రమాల ద్వారా దోమల నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.



మందును పిచికారి చేయిస్తున్న జిల్లా మలేరియా అధికారి, సర్పంచ్



విత్తన బంతులు సిద్ధం

అటవీ ప్రాంత విస్తీర్ణం పెంచేందుకు విత్తన బంతులు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. యాలాలలోని బాలుర ఉన్నత పాఠశాలలో విత్తన బంతులను విద్యార్థులు తయారుచేశారు. దాదాపు 5 వేలకు పైగా వింతన బంతులను తయారు చేసి ఓ తరగతి గదిలో ఆరబోశారు. వర్షాలు కురిసే సమయంలో పల్లపు ప్రాంతం, అటవీ ప్రాంతాల్లో వీటిని విసిరేందుకు ప్రణాళికలు వేస్తున్నారు.

- యాలాల (తాండూరు)

పెరిగిన స్వీట్‌కార్న్ ధర

పెద్దేముల్ (తాండూరు): స్వీట్‌కాన్ ధర పెరిగింది. నెల రోజుల వరకు సాధారణంగా ఉన్న ధర ఒక్కసారిగా పెరిగింది. పెద్దేముల్ మండలంలోని బుద్దారం, పెద్దేముల్, గాజీపూర్ గొట్లపల్లితో పాటు పలు గ్రామాల్లో స్వీట్‌కార్న్ పంటను సాగు చేసిన రైతులు రూ.400 నుంచి రూ.500లకు క్వింటాళ్లు విక్రయించారు. కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా రాలేని పరిస్థితి ఉండేది. పంట పూర్తయిన తరువాత నేడు రూ.1,400 నుంచి రూ.1,600 వరకు ధర పలుకుతోంది. ధర బాగానే పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



బుద్దారంలో స్వీట్ కార్న్‌ను సేకరిస్తున్న రైతు

తపాలాకు 'ఆధార్' సేవలు

- ఇకపై తపాలా కార్యాలయాల్లో 'ఆధార్ కార్డు' సవరణలు
- 15 నిమిషాల వ్యవధిలో ఆన్‌లైన్‌లో అప్‌డేట్
- సెప్టెంబర్ నుంచి అమల్లోకి..
- విధివిధానంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ



తాండూరు తపాలా కార్యాలయం

తాండూరు:

ఆధార్ గుర్తింపు కార్డులో సవరణలు చేసుకోవాలంటే.. తప్పొప్పులు సరిదిద్దాలంటే ఇక నుంచి సులభతరం కానుంది. ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకునేందుకు ఇప్పుడు తపాలా కార్యాలయానికి వెళ్లాల్సిందే. ఆధార్ అప్‌డెట్‌ను కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖకు అప్పగించింది. అచ్చుతప్పులతో పాటు, ఇంటి చిరునామాను సవరణకు అవకాశం కల్పించింది. భారత విశిష్ట ప్రాధికారిక సంస్థ (యూఐడీఐఏ) ఒప్పందం కుదుర్చుకుంది. రూ.25 చెల్లిస్తే చాలు 15 నిమిషాల వ్యవధిలో ఆధార్ అప్‌డెట్ అవుతుంది. సెప్టెంబర్ నుంచి జిల్లాలోని తపాలా కార్యాలయాల్లో అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించారు.

వికారాబాద్ పట్టణంలో ఒక ప్రధాన, మూడు ఉప, 204 తపాలా శాఖ కార్యాలయాలున్నాయి. వికారాబాద్ డివిజన్‌లో 90 శాఖ ఆఫీసులు, తాండూరు సబ్ డివిజన్ పరిధిలో 114 శాఖలు ఉన్నాయి. జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇప్పటికే తపాలా శాఖ ఆన్‌లైన్ సేవలను ప్రారంభించింది. మొదటి విడతలో వికారాబాద్ ప్రధాన తపాలా కార్యాలయంలో ఆధార్ సవరణ కేంద్రం ప్రారంభించేందుకు ఆ శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. విడతల వారిగా ఉప తపాలా కార్యాలయాలు, బ్రాంచి తపాలా కార్యాలయాలకు ఆధార్ సవరణ సేవలను ప్రారంభించనున్నారు. కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

తపాలా ఉద్యోగులకు శిక్షణ..

సెప్టెంబర్‌లో ఆధార్ కార్డుల సవరణపై ఎంపిక చేసిన తపాలా ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నారు. సిబ్బందికి ఆధార్ అవరణ ఆన్‌లైన్‌లో పొందుపర్చే విధానం, తదితర వివరాలను పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నారు. జిల్లాలో వచ్చేనెలలో ఆధార్ సవరణ కేంద్రం ఏర్పాటుకు ప్రక్రియ కొనసాగుతోందని, విడతల వారిగా అందుబాటులోకి వస్తాయని తపాలా శాఖ అధికారులు వెల్లడించారు.

15 నిమిషాల్లో అప్‌డేట్

- తపాలా శాఖ ద్వారా ఆధార్ కార్డుల సవరణ కోసం తీసుకున్న దరఖాస్తులను 15 నిమిషాల్లో అప్‌డెట్ అయ్యాక 24 గంటల వ్యవధిలో ఆధార్ కార్డును తీసుకోవచ్చు.
- ఆధార్ కార్డులో సవరణలు చేసుకునేందుకు బయోమెట్రిక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- వేలిముద్రల అనంతరం యూఐడీఐఏ సర్వర్ అప్‌డేషన్ కోసం అనుమతి వస్తుంది.
- మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ఆధారంగానే ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవాలి.
- 15 నిమిషాల వ్యవధిలో ఈ ప్రక్రియను పూర్తవుతుంది.

ఆరోగ్యంపైనా దృష్టి సారించండి

- సిబ్బందికి ఎస్పీ అన్నపూర్ణ సూచన
- పోలీస్ సిబ్బంది, కుటుంబీకులకు ఉచిత ఆరోగ్య శిబిరం



బీపీ చెక్ చేసుకుంటున్న ఎస్పీ అన్నపూర్ణ

అనంతగిరి (వికారాబాద్): ఆరోగ్యంపై శ్రద్ధ ఉంచితేనే విధులపై ఆసక్తి, అంకితభావం పెరుగుతుందని ఎస్పీ అన్నపూర్ణ తెలిపారు. వికారాబాద్‌లోని ఎస్పీ కార్యాలయ ఆవరణలో శనివారం పోలీసులు, వారి కుటుంబసభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎస్పీ అన్నపూర్ణ ప్రారంభించి మాట్లాడారు. పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు. సిబ్బంది విధుల్లో ఉంటూ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేస్తుండడంతో అనేక ఆరోగ్య సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యం బాగుంటేనే విధులు, కుంటుంబంపై అంకితభావం ఏర్పడుతుందని తెలిపారు. శిబిరంలో మధుమేహం, రక్తపోటు, హార్ట్ ఈసీజీ తదితర పరీక్షలు చేశారు. కార్యక్రమంలో యశోద ఆస్పత్రి వైద్యులు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతోనే ప్రశాంతత

అనంతరం కార్యాలయంలో ధ్యానం ప్రాముఖ్యం వివరించారు. శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్‌పుల్ ఆధ్వర్యంలో ధ్యానంపై అవగాహన కల్పించారు. విధుల నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురికాకుండా ధ్యానం చేయాలన్నారు. ఒత్తిడిని జయించేందుకు ధ్యానం చక్కటి పరిష్కారమన్నారు. ఉద్యోగ రీత్యా ఒత్తిడిని తగ్గించుకునేందుకు ప్రతి సబ్ డివిజన్‌లో 3 రోజుల ధ్యానం శిబిరంనిర్వహిస్తామని ప్రకటించారు.



క్యూలో నిల్చున్న సిబ్బంది, కుటుంబీకులు

ఎమ్మార్ టీకాలతో ఐదుగురు విద్యార్థులకు అస్వస్థత

తాండూరు: మిజిల్స్, రుబెల్లా(ఎమ్మార్)టీకాలను వేసుకున్న ఐదుగురు విద్యార్థులు శనివారం అస్వస్థతకు గురయ్యారు. తాండూరు పట్టణంలోని నేతాజీ గురుకుల్ గురుదేవ్ పాఠశాలలో 288 మంది విద్యార్థులకు వైద్య సిబ్బంది ఎమ్మార్ టీకాలను వేశారు. అందులో ఐదుగురు విద్యార్థినుల పల్స్ రేట్‌పడిపోయింది. దీంతో వారిని స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం విద్యార్థుల తల్లి దండ్రులు ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈవిషయమై తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్యను వివరణ కోరగా 5 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం వాస్తవమేనన్నారు. పాఠశాలకు వెళ్లి వివరాలను సేకరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారని ఆయన తెలిపారు. శ్వాస తీసుకోవడం ఇబ్బంది ఎదురైందని వైద్యులు పేర్కొన్నారు.

'కమీషన్ల కక్కుర్తి'పై విచారణ

- 'సాక్షి' కథనంపై అధికారుల స్పందన
- పరిగి ఎమ్మార్సీలో విద్యాశాఖ అధికారుల విచారణ

సాక్షి ఎఫెక్ట్..



పరిగి ఎమ్మార్సీలో విచారణ చేస్తున్న విద్యాశాఖ అధికారులు

పరిగి:

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫారాలు కుట్టేందుకు కాంట్రాక్ ఇచ్చే విషయంలో కమీషన్లు తీసుకున్నారనే ఆరోపణలపై విద్యాశాఖ విచారణ చేపట్టింది. 15 రోజుల కిందట 'కమీషన్ల కక్కుర్తి' శీర్షికతో 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. విద్యాశాఖకు చెందిన ఇద్దరు గెజిటెడ్ హోదా అధికారులు తాజ్‌బాబు, వరలక్ష్మిలను విచారణాధికారులుగా నియమించగా శనివారం వారు విచారణ చేపట్టారు. పరిగి మండల విద్యావనరుల కేంద్రాన్ని సందర్శించారు. ఎంఈఓతో పాటు మరికొందరు కమీషన్లు తీసుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో విచారణ నిర్వహించారు. ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులను పిలిచి విచారణ జరిపారు. అనంతరం ఎస్ఎంసీ చైర్మన్లతో మాట్లాడతామని విచారణాధికారులు తెలిపారు.

రెండుగా చీలిన ఉపాధ్యాయ సంఘాలు

'కమీషన్ల కక్కుర్తి' విషయంలో జరుగుతున్న విచారణపై ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు రెండుగా విడిపోయాయి. విద్యా బోధన అటుంచి రోజు ఏదో ఒక సమస్యను పట్టుకుని పత్రికల్లో కనిపించే ఉపాధ్యాయ సంఘాల నేతలు ఈ విషయంలోనూ తమ మార్కు రాజకీయాలకు తెరతీశారు. వేర్వేరు ఉపాధ్యాయ సంఘాల నేతలు తమ వాదనలు వినిపిస్తూ ఎమ్మార్సీ ప్రాంగణంలో హడావుడి చేశారు. ఈ విషయమై విచారణ తూతూమంత్రంగా నిర్వహించారని టీయూటీఎఫ్ ప్రతినిధులు ఆరోపించారు. కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కావాలనే యూనిఫారాలు కుట్టించే అంశాన్ని రాజకీయం చేస్తున్నారని పీఆర్టీయూ, టీఎస్‌యూటీఎఫ్, టీజీయూఎస్, తపస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఎస్ఎంసీ తీర్మానాల మేరకే కుట్టేందుకు ఇచ్చారని, ఎలాంటి కమీషన్లు తీసుకోలేదని చెబుతున్నారు. స్థానిక దర్జీలకు ఇచ్చిన వారి విషయంలోనూ ఆరోపణలు ఉన్నాయని, ఆ విషయంలో విచారణ ఎందుకు చేయరని ప్రశ్నిస్తున్నారు.



వెండితెర



జయ జానకీ నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30
నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00



సార్లూ.. జర సూడండ్రి

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని గొట్టిముక్కుల అనుబంధ గ్రామమైన ఐనాపూర్‌లో ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు కూడా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కిటికీలు, డోర్లు పూర్తిగా పాడయ్యాయి. దీంతో ఉపాధ్యాయులు తట్లు, కవర్లు కట్టి కొనసాగిస్తున్నారు. వర్షం పడితే నీరంతా స్కూల్‌లోకి వస్తోంది. పాఠశాల ముందు భాగంలో ఉన్న రెండు గ్రిల్స్‌లో ఒకదానిని బిగించి, రెండో దాన్ని వదిలేశారు. గ్రిల్స్ లేకపోవడంతో పిల్లలు అందులో ఆడుకుంటున్నారు. పిల్లలు కిటికీ లోంచి కిందపడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి కిటికీలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అభివృద్ధి ఎక్కడ?

- అభివృద్ధికి ఆమడదూరంలో ఐనాపూర్
- మౌలిక వసతుల్లేక కొట్టుమిట్టాడుతున్న అనుబంధ గ్రామాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు


నాచుపట్టిన వాటర్ ట్యాంకర్

అనంతగిరి: మండలంలోని ఐనాపూర్ గ్రామం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో ఆ గ్రామంలో సమస్యలు తాండవిస్తున్నాయి. గొట్టిముక్కులకు అనుబంధ గ్రామమైన ఐనాపూర్‌లో సుమారు 250 మంది జనాభా ఉంటారు. 40 వరకు కుటుంబాలు జీవిస్తున్నాయి. అభివృద్ధిని ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటివరకు గ్రామంలో ఒక్క సీసీ రోడ్డు కూడా వేయించలేదని, గ్రామానికి ప్రధాన రోడ్డు నుంచి సగం వరకే బీటీ రోడ్డు ఉందని, సగం రోడ్డు మొత్తం కంకర తేలడంతో దానిపైనే ప్రయాణించాల్సిన దుస్థితి దాపురించిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కూడా సీసీ రోడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్డు లేక ఇండ్ల ముందు బురదమయంగా మారుతోంది. గ్రామంలో తాగునీటి సరఫరాకు రెండు మినీ వాటర్ ట్యాంకులు ఉన్నాయి, కానీ అవి పూర్తిగా నాచు పట్టిపోయాయి. నీరు కూడా వృథాగా పోతోంది. విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో నిత్యం రాత్రి అయ్యిందంటే చాలు ప్రజలు బయటకు వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు. వర్షకాలం కావడంతో ఇండ్ల మధ్య ఏపుగా పిచ్చిమొక్కలు పెరిగాయి. ఈ మధ్య పాము సంచరించడంతో చుట్టు పక్కల ఇండ్ల ప్రజలు జంకుతున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ కింద పనులు కొనసాగుతున్నాయి. గత 4–5 నెలల కిందట గ్రామంలో కొత్త వాటర్ ట్యాంకు నిర్మిస్తామని ముగ్గు కూడా వేశారు. ఇపుడేమో పాత మినీ వాటర్ ట్యాంకర్లలోనే కనెక్షన్‌లు ఇస్తామని పేర్కొనడంతో గ్రామస్తులు అంగీకరించడం లేదు. ఈ మినీ వాటర్ ట్యాంకులు శిథిలావస్థలకు చేరుకున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు


ఇళ్ల మధ్య పెరిగిన పిచ్చిమొక్కలు

పట్టించుకుని తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సీసీ రోడ్లు లేవు



సీసీ రోడ్లు లేక నానా అవస్తలు పడుతున్నాం. ఈ పాలనలో ఒక్క సీసీ రోడ్డు కూడా వేయలేకపోయారు. మురుగు కాల్వలు లేకపోవడంతో వర్షాలు కురిస్తే చాలు రోడ్లు లేకపోవడంతో బురదమయంగా మారుతాయి. వీధి లైట్లు లే క తీవ్ర అవస్థలు పడుతున్నాం.

– కిష్టయ్య, ఐనాపూర్

స్పందించాలి



గ్రామంలో ఉన్న సమస్యలను చూసైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి. గ్రామంలో ఇండ్ల మధ్య పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు, విష కీటకాలు సంచరిస్తున్నాయి. ప్రధాన రోడ్డు నుంచి బీటీ రోడ్డు లేకపోవడంతో కంకర రోడ్లలోనే ప్రయాణించాల్సి వస్తుంది.

–అనంతయ్య, ఐనాపూర్

సర్పంచ్, ఎంపీటీసీల గౌరవ వేతనం పెంచాలి


పోస్టర్ విడుదల చేస్తున్న రాజునాయక్

ధారూరు: సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యుల గౌరవ వేతనాన్ని పెంచాలని ధారూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజునాయక్ డిమాండ్ చేశారు. యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో దోర్నాల్‌లో మాజీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్ల డిమాండ్ల సాధన సదస్సు వాల్‌పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరికి గౌరవ వేతనం రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు ఇవ్వాలన్నారు. ఈనెల 22న వికారాబాద్‌లో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు యంగ్ లీడర్స్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ ఆర్‌సీపీ అధ్యక్షుడు మహిపాల్, యంగ్ లీడర్స్ గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి ఉపేదర్ పాల్గొన్నారు.

పచ్చని అడవులతోనే ప్రగతి


విత్తన బంతులను విసురుతున్న దృశ్యం

అనంతగిరి: పచ్చని అడవులతోనే ప్రగతి సాధ్యమవుతుందని ఎంపీడీఓ సత్తయ్య అన్నారు. మండలంలోని మదన్‌పల్లి అడవుల్లో అధికారులు, సర్పంచ్, ప్రజాప్రతినిధులు కలిసి విత్తన బంతులను శనివారం విసిరారు. 15 రోజుల కిందట మదన్‌పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విత్తన బంతులను విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ హరితహారంలో భాగంగా మండలానికి లక్ష విత్తన బంతులు తయారు చేయాలని ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ అమృత, సూపరింటెండెంట్ చెన్నారెడ్డి, సర్పంచ్ మణెమ్మ, వీఆర్ఓ తులసీరాం, ఏపీఎం లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు వరలక్ష్మి, శేఖంధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, ప్రసన్నకుమార్, నాగరాజు, ఉపాధి ఈసీ జ్యోతి, టీఏ లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాంచంద్రయ్య, ఉపాధ్యాయులు బాలయ్య, సమద్ పాల్గొన్నారు.

Zone Guide

రేపు రుద్రాభిషేకం

అనంతగిరి: మండలంలోని మదన్‌పల్లి సమీపంలో ఉన్న లొంకల సంగమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రుద్రాభిషేకం చేస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్నామన్నారు. అనంతరం అన్నదానం చేస్తారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

అనంతగిరి: వికారాబాద్ పట్టణానికి సమీపంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాస చివరి సోమవారాన్ని పురస్కరించుకుని పార్వతి పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి, శివశంకర్ స్వామి తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 5గంటలకు మహా రుద్రాభిషేకం, 10గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు ఎన్‌ఐఓఎస్ అక్షరాస్యతా పరీక్షలు

మోమిన్‌పేట: గ్రామాల్లో 15 ఏళ్లు నిండిన వయోజనులకు నేషనల్ లిటరసీ అథారిటీ వారు ఎన్‌ఐఓఎస్ సంస్థ ద్వారా అక్షరాస్యతా పరీక్షలను ఆదివారం నిర్వహిస్తున్నట్లు సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ కృష్ణ తెలిపారు. మండలంలోని 20 పంచాయతీల పరిధిలో 400 మంది అక్షరాస్యులకు ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. అక్షరాస్యులు, బడి మధ్యలో మానేసినవారు, గత ఎన్‌ఐఓఎస్‌లో సి గ్రేడు పొందిన వారు ఈ పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు. ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష రాసి ఉత్తీర్ణత పొందడం వల్ల అక్షరాస్యులుగా అధికారిక గుర్తింపు వర్తిస్తుందన్నారు. అన్ని పంచాయతీల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎప్పుడైనా పరీక్ష రాయవచ్చని ఆయన సూచించారు.

ప్రతి ఒక్కరికీ రక్త పరీక్షలు అవసరం


గ్రూపులను వెల్లడిస్తున్న సర్పంచ్

మోమిన్‌పేట: ప్రతీ ఒక్కరికీ రక్త పరీక్షలు అవసరమని మండ ల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్ అన్నారు. మండల పరిధిలోని మేకవనంపల్లిలో యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్త గ్రూపుల పరీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త గ్రూపులు తెలిసినప్పుడు నేరుగా ఇతరులకు రక్తదానం చేసేందుకు వీలుంటుందన్నారు. ఊ కార్యక్రమంలో యంగ్ లీడర్స్ కోఆర్డినేటర్ చంద్రమౌళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


ఆందోళన చేస్తున్నఉద్యోగులు

వికారాబాద్ అర్బన్: సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వీ.చిరంజీవి, ఉపాధ్యక్షుడు నవీన్, శ్రీకాంత్ తదితరులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా డీఆర్‌డీఓ కార్యాలయం నుంచి ఎన్‌టీఆర్ చౌరస్తా వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. మండల స్థాయి అకౌంటెంట్, ఆపరేటర్, అటెండర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కించాలన్నారు. టీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బీ.క్రిష్ణ సమ్మెకు మద్దతు తెలిపారు.

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసీ 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బరౌనీ
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఞదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతుబల
3) మానస కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) ఠుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిశ్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమట్ 2) చరమ
3) దద్రీక 4) అధివస

51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞాని జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇగ్నేషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్తూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబరం స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖేడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
   a) 7 b) 19 c) 18
   d) 9 e) 22
2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
   a) 40 b) 50 c) 25
   d) 70 e) 80
3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
   a) 15810 b) 18728
   c) 16728 d) 14728
   e) 12728
4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
   a) 8 b) 3 c) 12
   d) 16 e) None of these
5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
   a) 548 b) 505 c) 620
   d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178


6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
   a) May b) March
   c) April d) January
   e) None of these
7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
   a) A b) E c) D
   d) F e) None of these
8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
   a) January, March





   b) March, April
   c) April, May
   d) January, February
   e) None of these
9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
   a) One b) Three
   c) Two d) Four
   e) None
10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
    a) 8 % b) 10%
    c) 15% d) 18%
    e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
    a) 2005 b) 2006
    c) 2008 d) 2009
    e) 2010
12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
    a) 150% b) 250%
    c) 450% d) 350%
    e) None of these
13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
    a) 32% b) 37%
    c) 42% d) 46%
    e) 29%
14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
    a) 400 b) 1600
    c) 1800 d) 900
    e) None of these
15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
    a) 7 : 8 b) 8 : 5
    c) 5 : 8 d) 7 : 9
    e) None of these


Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.


There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
    a) 204 b) 180 c) 193
    d) 191 e) 229
17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
    a) 5 b) 8 c) 13
    d) 12 e) 18
18. What is the number of students who like exactly two drinks out of the given three options?
    a) 221 b) 223 c) 227
    d) 229 e) 231
19. What is the number of students who like at least one drink?
    a) 455 b) 465
    c) 475 d) 485
    e) 500
20. What is the number of students who like at least two drinks?
    a) 232 b) 234
    c) 236 d) 238
    e) 240
21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
    a) 8.30 a.m. b) 8.30 p.m.
    c) 10.20 a.m. d) 10.20 p.m.
    e) None of these

Key & Solutions


1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
   $3 + 340 = ?^3$
   $343 = ?^3$
   $? = 7$ ***Ans: a***
2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
   $156 + ? + 26 = 252$
   $? = 70$ ***Ans: d***
3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
   $324 \times 6 + 1849 \times 7.5 = ?$
   $? = 15811 \cong 15810$ ***Ans: a***
4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
   $\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
   $\therefore ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***
5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
   $8 \times 86 = ? + 181$
   $688 = 181 + ?$
   $? = 507 \cong 505$ ***Ans: b***
6. In April:
   $= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$
   $= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***
7. For Only 'D' continuous increment available. ***Ans: c***
8. In January & February, kid's garments production is equal. ***Ans: d***
9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173 = 1106
   25% ⇒ ¼ × 1106 = 277
   Only company 'D' has more than 277 ***Ans: a***
10. Required % $= \frac{180 - 160}{180} \times 100\%$
    = 11.11% ***Ans: e***
11. In 2005,
    Difference = 250 – 200 = 50
    In 2006,
    Difference = 250 – 150 = 100
    In 2007,
    Difference = 400 – 100 = 300
    In 2008,
    Difference = 350 – 200 = 150
    In 2009,
    Difference = 400 – 300 = 100
    In 2010,
    Difference = 500 – 250 = 250 ***Ans: c***
12. Req.% $= \frac{350 - 100}{100} \times 100 = 250\%$ ***Ans: b***
13. Req.% $= \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$
    $\cong 32\%$ ***Ans: a***
14. Required average
    $= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$
    $= \frac{1800}{6} = 300$ ***Ans: e***
15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
    7 : 8 ***Ans: a***
16. Number of students who do not like any drink = 7% ⇒ 35
    Total students ⇒ 100%
    $\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



    No. of students who only like milk = 191 ***Ans: d***
17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***
18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***
19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***
20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***
21. 

    Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
    ∴ Remaining distance = 30 km
    time $= \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
    = 20 min
    ∴ They meet at 10:20 a.m. ***Ans: c***

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్లకన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



వింత



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



కనుక్కోండి


పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది






గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి


అంకెలు కలపండి.. రంగులు వేయండి



ఆస్పత్రుల నిర్మాణాలు వేగిరం చేయండి

ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో కలెక్టర్ దివ్య సమీక్ష

అనంతగిరి (వికారాబాద్): జిల్లాలోని నిర్మాణ దశల్లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ దివ్య ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణాల పురోగతిపై ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 10 ఆస్పత్రుల భవనాలు నిర్మాణ దశలో కొనసాగుతున్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. పనుల్లో నాణ్యత పాటించాలని, పేదలు వచ్చే ఈ ఆస్పత్రులను అన్ని హంగులతో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని వికారాబాద్‌లో 100 పడకలు, పరిగిలో 30, కొడంగల్‌లో 50 పడకలతో ఆస్పత్రులతో పాటు తాండూరులో నిర్మించే మెటర్నరీ చైల్డ్ హెల్త్ సెంటర్, ప్రసూతిశాలలున్నాయని తెలిపారు. కొన్ని ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షలో టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పచ్చ తోరణ స్వాగతం

ఇదో ప్రకృతి సొరంగం. పర్యాటకులను ఆకట్టుకునే పచ్చని పందిరి. వికారాబాద్ – అనంతగిరి మార్గంలో రాజీవ్‌నగర్ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా పెద్దపెద్ద మర్రిచెట్లు రోడ్డును కప్పేశాయి. సుమారు అరకిలోమీటర్ దూరం సొరంగం మాదిరిగా పచ్చటి పరవళ్లు అల్లుకున్నాయి. ఈ మార్గం గుండా వెళ్తుండగా ప్రజలు కొద్దిగా నెమ్మదిగా ఆహ్లాదకరంగా ప్రయాణం చేస్తుంటారు. రంగురంగుల పూలు చెట్ల నుంచి తెగిపడి రోడ్డుకు మరింత అందాన్ని తెచ్చిపెడుతున్నాయి.

- వికారాబాద్ అర్బన్

వికారాబాద్ | ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి

సీపీఎస్ అంతం.. ఎస్టీయూ పంతం

పరిగి: ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి గుర్తుచేశారు. పరిగిలోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం ఎస్టీయూ 70వ వసంతాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో పతనమవుతున్న నైతిక విలువలు కాపాడాల్సిన అవసరం నేటితరం ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు రాష్ట్ర పునర్నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించాలని సూచించారు. సర్వీస్ రూల్స్ రావడంతో ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందగౌడ్, జిల్లా అధ్యక్షుడు బసిరెడ్డి డిమాండ్ చేశారు. పూర్వ జిల్లాల ఆధారంగానే పదోన్నతులు చేపట్టాలని, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంలో మొదటి నుంచి తమ సంఘం ముందుందని తెలిపారు. అనాలోచితంగా ప్రవేశపెట్టిన సీపీఎస్‌ను రద్దు చేయాలని, జోన్ల రద్దు విషయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్వ జిల్లాల పరిధిలో 10 జోన్లు ఏర్పాటు చేయాలని, సీపీఎస్ అంతం.. ఎస్టీయూ పంతం అనే నినాదంతో కార్యక్రమాలు చేస్తామని ప్రకట్రించారు. అనంతరం పలు తీర్మాణాలు ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్‌రెడ్డి, కార్యదర్శులు సురేందర్, రవీందర్‌రెడ్డి, రహీంఖాన్, రాములు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకుఉ షఫీ, దయాకర్, ఖయ్యూం, కనకాచారి, లక్ష్మారెడ్డి, ప్రమోద్‌రెడ్డి, పరమేశ్, రామలింగారెడ్డి, కృష్ణారెడ్డి, హన్మంత్‌రెడ్డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న హరీశ్వర్‌రెడ్డి

- సందడిగా 5వ జాతీయ లగోరి జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం
- సాంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్

ఆరంభం అదిరింది!

అనంతగిరి (వికారాబాద్):

జాతీయ లగోరి జూనియర్ చాంపియన్‌షిప్ శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. వికారాబాద్‌లోని బ్లాక్‌గ్రౌండ్‌లో 5వ జాతీయ లగోరి జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలను వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. మొత్తం 11 రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, జార్ఖండ్, కర్నాటక, పుదిచ్చేరి, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, హర్యానా, ఢిల్లీ, తమిళనాడులకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో లగోరి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నవీన్‌కుమార్, ఇంటర్నేషనల్ లగోరి కార్యదర్శి సందీప్ గౌరవ్, వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఎంపీడీఓ సత్తయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శివరాజు, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షుడు కృష్ణయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వివేకనందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.జోరుగా, హుషారుగా ప్రారంభ వేడుకలు జరిగాయి. క్రీడా పోటీలకు మైదానంలో రెండు కోర్టులు ఏర్పాటుచేశారు. ఒక కోర్టులో బాలురు, మరో కోర్టులో బాలికల జట్లు పోటీపడ్డాయి. నేటితో పోటీలు ముగుస్తాయి. ఈ పోటీలను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరిస్తున్న అతిథులు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే సంజీవరావు



కృష్ణగోపికల నృత్యం



విద్యార్థిని నృత్య ప్రదర్శన



చాంపియన్‌షిప్‌లో లగోరి ఆడుతున్న ఇరుజట్లు

పాత పింఛన్ సాధనే లక్ష్యం



డీఆర్‌ఓకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

వికారాబాద్ అర్బన్: పాత పింఛన్ విధానం వర్తించని ఉద్యోగ, ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవు పెడుతున్నట్లు టీఎస్‌సీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శి అనిల్ తెలిపారు. వికారాబాద్‌లోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం డీఆర్‌ఓ సంధ్యారాణికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానంతో దాదాపు లక్ష 25 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సామాజిక ఆర్థిక భద్రతకు దూరమై అయోమయపరిస్థితిలో ఉన్నారని తెలిపారు. సీపీఎస్ విధానంతో పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి పొందాల్సిన ఎలాంటి బెనిఫిట్స్‌ను పొందడం లేదన్నారు. ఉద్యోగులను తీవ్రంగా వేధిస్తున్న సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పింఛన్ అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి వికారాబాద్‌లో నిరసన ప్రదర్శనలో పాల్గొనాలని రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్ కోరారు. కార్యక్రమంలో నాయకులు మురహరినాథ్, భాస్కర్, నరేందర్, రఘునాథ్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

హలో సాక్షి..
కొడంగల్: 83411 80656
కొడంగల్ రూరల్: 949401 6488
బొంరాస్‌పేట: 9491493147
దౌల్తాబాద్: 97056 20780
మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.



బొంరాస్‌పేట: అంతర్రాష్ట్ర రహదారి నుంచి మండల కేంద్రానికి నూతనంగా నిర్మించిన బీటీ డబుల్ రోడ్డు నాణ్యత లోపంతో మట్టిలా కొట్టుకుపోతుంది. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94940 18280

సంతలో దొంగలు!

- తుంకిమెట్ల సంతలో ప్రతీవారం చోరీలు
- నగదు, సెల్‌ఫోన్‌ల అపహరణ
- లబోదిబోమంటున్న బాధితులు
- పోలీసుల నిఘా కరువు

బొంరాస్‌పేట: మండల పరిధిలోని తుంకిమెట్లలో ఆదివారం జరిగే వారాంతపు సంతలో జేబుదొంగలు జనాన్ని బెంబేలెత్తిస్తున్నారు. సంతకు వచ్చే ప్రజల నుంచి నగదు, విలువైన సెల్‌ఫోన్‌లు అపహరిస్తున్నారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నా.. చోరీలు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మండలవాసులు. మూడేళ్లుగా సంతలో జేబుదొంగతనాలు చోటుచేసుకుంటున్నాయి. సంతకు బొంరాస్‌పేట, నాందార్‌పూర్, ఏర్పుమళ్ల, మెట్లకుంట, చౌదర్‌పల్లి, లింగన్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, రేగడిమైలారం, కొత్తూరు ఆయా గ్రామాలు.. తండాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వస్తుంటారు. దొంగలు పురుషుల ప్యాంటు జేబుల్లో ఉన్న నగదు, సెల్‌ఫోన్‌లను అందిన కాడికి అపహరిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ బాధితులు ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ఆగని జేబు దొంగతనాలు

గత ఆదివారం ఉదయం మండలంలోని మెట్లకుంట పంచాయితీ పరిధిలోని లోతికుంట తండాకు చెందిన రైతు గేమ్యానాయక్ తుంకిమెట్ల సంతకు వచ్చాడు. తన బంధువు కోసం నిరీక్షిస్తుండగా దొంగలు ఆయనను ఏమార్చి తన జేబులో ఉన్న ఉదయం రూ. 20వేల నగదుతో పాటు పర్సును కొట్టేశారు. కొద్దిసేపటి తర్వాత గమనించిన బాధితుడు లబోదిబోమన్నాడు. అనంతరం ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తుంకిమెట్లలో బీజాపూర్–హైదరాబాద్ అంతర్రాష్ట్ర రహదారిపై ప్రతి ఆదివారం ఉదయం 6 నుంచి సంత జరుగుతుంది. తాజా కూరగాయలు లభిస్తుండడం, ఆదివారం సెలవుదినం కాదడంతో సంతకు వచ్చే జనం క్రమంగా పెరుగుతున్నారు. జనం కిటకిటలాడుతుండడంతో దొంగలు సందట్లో సడేమియా అన్నవిధంగా చెలరేగిపోతున్నారు. 'హస్త' కళ చూపిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు.


తుంకిమెట్ల సంత

నిఘా పెంచాలి..

సంతలో దొంగతనాలు చోటుచేసుకోకుండా పోలీసుల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని మండలవాసులు కోరుతున్నారు. చోరీల విషయంలో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. సంతలో చోరీల విషయమై ఎస్ఐ వెంకటేశ్వర్లు.. స్పందిస్తూ సంతలో పోలీస్ నిఘా ఉంచి చోరీలను నివారిస్తామని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

న్యూస్ బాక్స్

పర్సాపూర్‌లో ప్రత్యేకపూజలు

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని పర్సాపూర్‌లో శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆంజనేయస్వామివారికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామావళి, తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రైతులు, యువకులు ఆంజనేయస్వామివారి పల్లకీసేవను నిర్వహించారు. పల్లకీసేవ ఎదుట భజనలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధులమీదుగా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు స్వామివారికి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.


పల్లకీసేవ ఎదుట భజన

ఘనంగా అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం

దౌల్తాబాద్: మండల పరిధిలో శనివారం అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకుడు వెంకటేష్ మాట్లాడుతూ.. వెయ్యి మాటలు చెప్పలేని అర్థాన్ని ఒక్క ఫొటోతో చెప్పవచ్చన్నారు. అలాంటి మధురమైనా జ్ఞాపకాలు, తీపిగుర్తులను ఫొటోల్లో బంధించి వీలు దొరికినప్పుడు చూస్తూ గతాన్ని గుర్తుచేసుకుంటే కలిగే ఆనందాన్ని మాటల్లో వర్ణించలేమన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు అశోక్, శివశంకర్, వెంకటేష్ , చందు, కృష్ణ ఉన్నారు.


పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

రేపటి నుంచి జోనల్ క్రీడలు

జోనల్ కార్యదర్శి వడ్డెన్న

బొంరాస్‌పేట: కొడంగల్ జోనల్ క్రీడల నిర్వహణలో మార్పులు చేసి ఈనెల 21 నుంచి నిర్వహించనున్నట్లు కొడంగల్ జోనల్ కార్యదర్శి పీడీ వడ్డెన్న తెలిపారు. ఈమేరకు జోనల్ క్రీడల నిర్వహణపై శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇదివరకు 19న నిర్వహించాలని ఉండగా.. 21కి మార్పుచేశామని చెప్పారు. కొడంగల్ జోనల్‌లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అండర్–14, అండర్–17 విభాగంలో బాలబాలికలకు క్రీడా పోటీలుంటాయని పేర్కొన్నారు. కొడంగల్ జోనల్ పరిధిలోని బొంరాస్‌పేట, దౌల్తాబాద్, కొడంగల్ మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. సోమవారం బొంరాస్‌పేట జెడ్పీహెచ్ఎస్ మైదానంలో వాలీబాల్, 24న దౌల్తాబాద్‌లో కబడ్డీ, 29న దౌల్తాబాద్ మండలం కుదురుమళ్లలో ఖోఖో జోనల్ స్థాయి పోటీలుంటాయని చెప్పారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ బోనఫైడ్, ఆధార్‌కార్డులు, ఆటవస్తులతో రావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పీఈటీ శ్రీకాంత్ ఉన్నారు.

విధిగా టీకాలు వేయించాలి

దౌల్తాబాద్: చిన్నారులకు విధిగా టీకాలు వేయించాలని వైద్యాధికారి కృష్ణయ్య సూచించారు. శనివారం మండలంలోని కొడీడ్ గ్రామంలో విద్యార్థులకు రుబెల్లా, మీజిల్స్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాక్సినేషన్ ఈనెల 23 వరకు కొనసాగుతుందని, అందరూ విధిగా తమ పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం మోహన్, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కొడంగల్ రూరల్: తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల వయసులోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని అంగడి రాయిచూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు సరస్వతి సూచించారు. శనివారం పట్టణ శివారులోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆగస్టు 17నుంచి పిల్లలకు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ స్రవంతి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు టీకాలను వేస్తున్న వైద్య సిబ్బంది

లోకల్ వాయిస్

ఉపాధ్యాయులను నియమించాలి



మాది గ్రామం మహంతీపూర్. ఊళ్లో ఏడో తరగతి వరకు పాఠశాల ఉంది. కొన్నేళ్లుగా సర్కారు పంతుళ్లు లేరు. విద్యార్థులకు సరైన చదువు అందడంలేదు. ఇదివరకు చందాలు వేసుకొని వలంటీర్లను పెట్టుకున్నాం. ప్రస్తుతం ఎంఈఓ ఇద్దరు వలంటీర్లను ఇచ్చారు. ఉపాధ్యాయులను కేటాయించాలి.

-కమలమ్మ, సర్పంచ్, మహంతీపూర్

కంచె ఏర్పాటు చేయండి



చౌదర్‌పల్లిలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. విద్యార్థులు ఆడుకునే ప్రదేశంలో కంచె లేకుండా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. తరచూ పశువులు ప్రమాదాల బారినపడుతున్నాయి. ట్రాన్స్‌కో అధికారులు స్పందించాలి.

-మధుసూదన్‌రెడ్డి, చౌదర్‌పల్లి

12



మన కొడంగల్

సాక్షి వికారాబాద్

ఆదివారం | ఆగస్టు | 20 | 2017

మండలానికి
35 చెత్త సేకరణ రిక్షాలు

కొడంగల్ రూరల్:మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరించేందుకు 35 రిక్షాలు వచ్చాయని ఎంపీడీఓ వీరబ్రహ్మచారి తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. పర్సాపూర్‌కు 2, పెద్దనందిగామకు 2, రావులపల్లికి 2, రుద్రారం గ్రామానికి 3, టేకుల్‌కోడ్‌కు 2, అంగడిరాయిచూర్‌కు 2, చిట్లపల్లికి 2, హస్నాబాద్‌కు 3, కొడంగల్ 6, మిగిలిన గ్రామ పంచాయతీలకు ఒక్కోటి పంపిణీ చేస్తామని అన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు పరీక్షలు

కొడంగల్ రూరల్:మండల పరిధి పర్సాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు శక్తి సామర్థ్యాల పరీక్షలు నిర్వహించారు. తల్లిదండ్రులకు చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం చిన్నారుల బరువును పరీక్షించారు.అనంతరం చిన్నారుల ఆరోగ్య విషయాలు తెలియజేసే ప్రోగ్రెస్‌కార్డులను వారి తల్లిదండ్రులకు అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అంజిలమ్మ, శారదమ్మ పాల్గొన్నారు.



'షెల్టర్' కరువు

బొంరాస్‌పేట: మండల పరిధిలో గిరిజన తండాల అధికం. చాలా తండాల గేట్‌ల వద్ద ప్రయాణికుల కోసం బస్ షెల్టర్ లేకపోవడంతో నిత్యం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వానాకాలం, వేసవిలో ఇక్కట్లు తప్పడం లేదు. ఈవిషయంలో ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

కొడంగల్:ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి శనివారం ఉదయం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడారు. ఆస్పత్రిలో ఉన్న పోస్టుల ఖాళీలపై ఆరా తీశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేసి 100 పడకల ఆస్పత్రి స్థాయికి పెంచారని అన్నారు. అయితే, కొడంగల్‌పై పాలకులు వివక్ష చూపిస్తూ ఇక్కడ 50 పడకల ఆస్పత్రిని మాత్రమే మంజూరు చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇలా చేయడం వల్ల కొడంగల్ ఆస్పత్రికి జరిగిన నష్టంపై తనకు అధికారిక సమాచారం ఇవ్వాలని సిబ్బందిని కోరారు. కేసీఆర్ కిట్, ఆస్పత్రిలో ఉన్న బెడ్లపై రోజుకో దుప్పటి మార్చాల్సి ఉండగా అలాంటిది ఇప్పటి వరకు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తనకు పూర్తి సమాచారం ఇవ్వాలని వైద్యులను కోరారు. ఈనెల 24న ఆస్పత్రి సలహా కమిటీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఈవిషయమై సలహా కమిటీలో ఉన్న సభ్యులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆస్పత్రి అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించేందుకు ఎజెండా సిద్ధం చేయాలన్నారు. డాక్టర్లు వైశాలి, వీణ, ప్రతాప్ చౌహాన్, ఫార్మాసిస్టు బసప్ప ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి

పంచాయతీల కోసం ప్రతిపాదనలు పంపాలి

బొంరాస్‌పేట:ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గిరిజన తండాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మండల కార్యాలయంలో అధికారులు, టీడీపీ నాయకులతో మాట్లాడారు. తాజాగా ప్రభుత్వం తండాలను పంచాయితీలుగా ఏర్పాటు చేసే క్రమంలో ప్రతిపాదనలు తయారు చేసి సౌకర్యాలపై దృష్టిసారించాలని సూచించారు. రహదారులపై ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద తండాలను పచాయితీలుగా మార్చేందుకు చుట్టుపక్కల ఉన్న తండాలను ఒకటిగా చూపించి గ్రామ పంచాయితీల ఏర్పాటు అయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తండాలకు మెరుగైన రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.

గురుకుల పాఠశాల సందర్శన మండలంలోని చిల్మల్‌మైలారం మైనార్టీ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యాబోధన, సౌకర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు తిరుపతిరెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, నాయకులు రాజేశ్‌రెడ్డి, నర్సింలుగౌడ్, రాములు, భీమయ్యగౌడ్ ఉన్నారు.

'భగీరథ' వేగవంతం చేయండి

కొడంగల్:నియోజకవర్గంలో చేపట్టిన మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి మెగా కంపెనీ ఇంజినీర్లకు సూచించారు. పట్టణ శివారులోని సిద్దనొంపు ఆలయ సమీపంలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను ఆయన శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ సిబ్బందితో మాట్లాడారు. పనులకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. కంపెనీ సీనియర్ ఇంజినీర్ అరవింద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు. పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో నాణ్యత, జవాబుదారీతనం పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుపతిరెడ్డి, మహ్మద్ యూసుఫ్, నందారం ప్రశాంత్, ముస్తాక్, శేఖర్, సంజీవరెడ్డి ఉన్నారు.

సోషల్ మీడియాతో బీజేపీని పటిష్టం చేస్తాం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిరణ్‌చంద్ర

తాండూరు: సోషల్ మీడియా ద్వారా పార్టీని విస్తృతంగా ప్రచారం చేసి వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్‌చంద్ర తెలిపారు. తాండూరు పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం సోషల్ మీడియా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాలో ఒబామా, ఉత్తర్‌ప్రదేశ్‌లో విజయదుందుభి ఎగురవేయడానికి కారణం సోషల్ మీడియా అని తెలిపారు. పార్టీని బూత్‌స్థాయి నుంచి పటిష్టం చేస్తామన్నారు. రాష్ట్రంలో 2019లో అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. 120 నియోజకవర్గాల్లో 25 వేల నుంచి 30 వేల మంది సోషల్ మీడియా కార్యకర్తలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వివేకానందరెడ్డి, బీజేవైఎం ఐటీ ఇన్‌చార్జి వివేక్, రాష్ట్ర కోశాధికారి రమ్యతేజ, కార్యనిర్వాహక కార్యదర్శి నాగేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వివేక్, నాయకులు భద్రేశ్వర్, కృష్ణముదిరాజ్ ఉన్నారు.

కొనసాగుతున్న సామాజిక తనిఖీ

తాండూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలు కొనసాగుతున్నాయి. 2016 ఫిబ్రవరి నుంచి 2017 మార్చి వరకు దాదాపు మండలంలో రూ.6 కోట్లతో ఉపాధి పనులు జరగ్గా ఈ నిధులకు సంబంధించి 25 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీలు సిబ్బంది చేస్తోంది. మండల పరిధిలోని అంతారం గ్రామంలో శనివారం సామాజిక తనిఖీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించింది.

ఉపాధి కూలీల ఇళ్ల వద్దకు వెళ్లి పనులు చేశారా.. కూలీ డబ్బులు అందాయా అని తదితర ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకున్నారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం, నాఫెడ్ కంపోస్ట్ లాంటి వాటికి బిల్లులు వచ్చాయా అనే కోణంలో తనిఖీలు చేస్తున్నారు.

Zone Guide

నేడు ఎన్ఐఓఎస్ పరీక్ష

దౌల్తాబాద్:వయోజనులకు ఆదివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఎన్ఐఓఎస్ (నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ) పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, సాక్షరభారత్ కోఆర్డినేటర్ వెంకటేష్ తెలిపారు. ఈ పరీక్ష రాసి అర్హత సాధించాలని సూచించారు.

నేడు బీజేపీ కార్యకర్తల సమావేశం

దౌల్తాబాద్:మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం బీజేపీ కార్యకర్తల మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు హాజరుకావాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన



పూజల్లో రేవంత్‌రెడ్డి

కొడంగల్: మండల పరిధిలోని చిన్ననందిగామలో శనివారం ఉదయం శ్రీబలభీమసేన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పురోహితులు కిట్టుస్వామి, సభావతి ప్రకాశ్, దత్తుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, దేవతా ఆహ్వానం, నవగ్రహ పూజ, జలాధివాసం, హోమం, ధాన్యధివాసం, మహామంగళహారతి నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఆలయ నిర్మాణానికి తనవంతు విరాళంగా రూ.50 వేలు అందజేశారు. అనంతరం అర్చకులు ఆయనను సన్మానించి ఆశీర్వదించారు. టీడీపీ నాయకులు తిరుపతిరెడ్డి, మహ్మద్ యూసుఫ్, నందారం ప్రశాంత్, హన్మంత్‌రెడ్డి, సంజీవరెడ్డి, చుక్కయ్య, నందారం రాజేందర్, ముస్తాక్, రాజేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

బొంరాస్‌పేట సర్పంచ్‌ల సమాచారం

పేరు	గ్రామం	సెల్‌నంబర్
వెంకటయ్యగౌడ్	గౌరారం	9440261112
కిష్టమ్మ	చౌదర్‌పల్లి	9676137859
అలివేలమ్మ	చిల్మల్‌మైలారం	9441833908
బసప్ప	లగచర్ల	9866820473
బాబయ్య	నాగిరెడ్డిపల్లి	9949314734
మోత్యానాయక్	బాపల్లి	9949315749
సునీత	మదన్‌పల్లి	9550231440
వెంకట్‌రెడ్డి	ఎన్కెపల్లి	9951383116
బాలమ్మ	కొత్తూరు	9494884405
అనంతయ్య	బురాన్‌పూర్	9885810597
బసమ్మ	వడిచర్ల	9346494188
లక్ష్మిబాయి	ఏర్పుమళ్ల	9849773729
సోమనాథ్	దుద్యాల	8978740965
శ్రీశైలం	నాందార్‌పూర్	9177703435
కమలమ్మ	మహంతీపూర్	9676889394
నర్సమ్మ	దుప్‌చర్ల	8142972667
లక్ష్మి	తుంకిమెట్ల	9951435565
లక్ష్మి	లింగన్‌పల్లి	8790656139
బాలమణి	హంసాన్‌పల్లి	7893893009



చౌరస్తా అంతా చిత్తడే



మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా.. చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతుంది. ముఖ్యంగా వివేకానంద విగ్రహం దగ్గర భారీగా నీరు నిలుస్తోంది. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా చర్యలు తీసుకోవడంలేదు. ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- కుల్కచర్ల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90102 99041

పాంబండ ముస్తాబు

నేటి నుంచే చిన్న జాతర

- వేలాదిగా తరలిరానున్న భక్తులు
- ఐదు రోజులపాటు ఉత్సవాలు
- భారీ ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

కుల్కచర్ల:

బండవెల్కిచర్ల శివారులో వెలిసిన ప్రసిద్ధ శివాలయం రామలింగేశ్వర స్వామి దేవాలయం పాంబండ చిన్న జాతరకు ముస్తాబైంది. ఆదివారం నుంచి గురువారం వరకు ఉత్సవాలు జరగనున్నాయి. సాక్షాత్తు శ్రీరాముడే శివలింగం ప్రతిష్ఠించారని చరిత్ర చెబుతోంది. కనుక ఇక్కడ వెలిసిన స్వామివారికి రామ లింగేశ్వరుడు అని పేరు. పాంబండ జాతర ఉత్సవాలు సంవత్సరంలో రెండు సార్లు జరుగుతాయి. ఉగాదికి 10 రోజుల ముందు ప్రారంభమై ఉగాదితో ముగుస్తుంది. శ్రావణ మాసం చివరి సోమవారం కంటే రెండు రోజుల ముందు నుంచి ప్రారంభమై 5 రోజుల పాటు ఉత్సవాలు జరుగుతుతాయి. పూర్వ రంగారెడ్డి జిల్లాతో పాటు మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ నుంచి పెద్ద మొత్తంలో భక్తులు వచ్చి స్వామివారి దర్శించుకుంటారు. అదే విధంగా కర్ణాటక నుంచి భారీ సంఖ్యలో ఒక రోజు ముందుగానే వచ్చి పాంబండ పై నిద్ర చేస్తారు. మరుసటి రోజు బండపై వెలసిన కొనేరులో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటారు.

శకటోత్సవం

సోమవారం సాయంత్రం శకటోత్సవం నిర్వహిస్తారు. బండవెల్కిచర్ల, కుల్కచర్ల, బోంరెడ్డిపల్లి, రాంగనర్ చెల్లాపూర్, సాల్వీడ్ గ్రామాల నుంచి ఎడ్ల బండ్లు అలంకరించుకుని దేవాలయం చూట్టూ తిరుగుతాయి. బండపై తిరిగే బండ్లను చూడటానికి పెద్ద మొత్తలంలో భక్తులు వస్తారు.

కొలిచిన వారికి కొంగుబంగారంగా పాంబండ రామ లింగేశ్వర స్వామి ఇక్కడి భక్తులు కొలుస్తారు. బండపై వెలిసిన కొనేటిలో స్నానాలు చేస్తే సకల సంపదలు కల్గుతాయని భక్తులు నమ్ముతారు. కొనేటిలో ఉన్న నీటిని తీసుకెళ్లి పొలంలో, పంటలపై, ఇళ్లల్లో చల్లుతారు. దేవాలయం అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.



పాంబండపై వెలసిన కొనేరు



పూజలందుకుంటున్న రామలింగేశ్వర స్వామి

న్యూస్ బాక్స్

దుకాణాలు తొలగించండి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న యువజన సంఘం నేతలు

పరిగి: వివేకానంద చౌరస్తాలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన మటన్, కూరగాయల దుకాణాలు తొలగించాలని యువజన సంఘం అధ్యక్షుడు పర్షమోని బాబయ్య కోరారు. ఈ మేరకు వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ తహసీల్దార్ గోవిందమ్మ, ఈఓపీఆర్డీ జయరామ్‌లను కలిసి వినతి పత్రం ఇచ్చారు. దుకాణాల వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయంలో స్పందించిన ఈఓపీఆర్డీ జయరాం దుకాణాదారులకు నోటీసులు అందజేయాలని పంచాయతీ ఈఓ అశోక్‌ను ఆదేశించారు.

ఘనంగా కాసాని జన్మదిన వేడుకలు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న యువసేన నాయకులు

పరిగి: మాజీ ఎమ్మెల్సీ, ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు పరిగిలో ఘనంగా శనివారం నిర్వహించారు. ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ముదిరాజ్ యువసేన పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు పర్షమోని బాబయ్య మాట్లాడుతూ ముదిరాజ్ హక్కుల కోసం కాసాని ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

పూరిపాకలోనే 'భోజనం'

- వాన వస్తే పొయ్యి మండదు.. అన్నం ఉడకదు..
- నిర్వాహకులకు తప్పని తిప్పలు
- మోడల్ పాఠశాల దుస్థితి

పూడూరు:

మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు నిర్వాహకులకు ఇబ్బందులు తప్పడంలేదు. మండల పరిధిలోని పలు పాఠశాలల్లో సరైన గదులు లేక పూరిపాకల్లోనే వంటలు చేస్తున్నారు. వర్షం పడితే పొయ్యి మండదు.. అన్నం ఉడకదు.. అన్న విధంగా మారుతోంది. మండల పరిధిలో 53 పాఠశాలు ఉండగా సగానికిపైగా కిచెన్‌షెడ్‌లు లేవు. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. వేసవిలో ఇబ్బందిలేకున్నా వర్షాకాలం వస్తే ఇబ్బందులు తప్పడం లేదని మధ్యాహ్న భోజన నిర్వహకులు చెబుతున్నారు. ప్రభత్వం గ్యాస్‌ను సక్రమంగా అందజేయకపోవడంతో కట్టెలపొయ్యి పైనే వంటలు చేస్తున్నామన్నారు. మండల పరిధిలోని మోడల్‌స్కూల్‌లో గుడిసె వేసుకుని ఆరుబయట మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. వర్షం వస్తే విద్యార్థులు, నిర్వాహకులు తడిసిపోయే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి కిచెన్ షెడ్‌లు నిర్మించాలని కోరుతున్నారు.





మోడల్ పాఠశాల ఆవరణలో వేసిన గుడిసె.. అందులోనే పిల్లలకు అందిస్తున్న భోజనం

భూముల వివరాలను సరిచేసుకోవాలి

కుల్కచర్ల: భూముల వివరాలను రైతులందరూ సరిచేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ శంకర్ తెలిపారు. శనివారం రెండో రోజు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇంటింటి భూ సర్వే కొనసాగింది. ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో క్షుణ్ణంగా భూ సర్వే చేయాలని సిబ్బందికి సూచించారు. స్థానికంగా లేని వారికి సమాచారం అందించాలన్నారు.



ఇప్పాయిపల్లిలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

లోకల్ వాయిస్

సీపీఎస్ విధానం రద్దు చేయాలి



సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. కొత్త విధానంతో ఉపాధ్యాయలు, వారి కుటుంబసభ్యులు తీవ్రంగా నష్టపోతారు. ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకుని విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఆదుకోవాలి.

- నర్సింహులు, ఉపాధ్యాయుడు, పూడూరు

బ్రిడ్జి త్వరగా పూర్తి చేయరూ..



రెండేళ్ల క్రితం ప్రారంభమైన కంకల్ వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోజూ విద్యార్థులు, ప్రజలకు అవస్థలు పడుతున్నారు. అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. పనులు త్వరితంగా పూర్తి చేసి సమస్యలు తీర్చాలి.

- అన్వర్, మండలకో-అప్షన్ సభ్యుడు, పూడూరు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



నేనే మంత్రి.. నేనే రాజు సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

జయ జానకి నాయక: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

ఫిదా:
భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797

కోటి అక్షరాల భావం

- ఫొటోగ్రఫీ ఒక కళ
- ఎంపీడీఓ సురేశ్‌బాబు
- కుల్కచర్లలో ఘనంగా దినోత్సవం

కుల్కచర్ల: ఫొటో గ్రఫీ ఒక కళ అని, కోటి అక్షరాలు కలిపే భావం ఒక్క ఫొటోలో తెలుస్తుందని కుల్కచర్ల ఎంపీడీఓ సురేశ్‌బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. కుల్కచర్ల, గండేడ్, దోమ ఫొటోగ్రఫీ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా మండల కేంద్రంలోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రింట్ మీడియాకు ఫొటో గ్రఫీ ఎనలేని అను బంధం ఉందన్నారు. పలువురు ఫొటో గ్రాఫర్స్ మాట్లాడుతూ.. డిజిటల్ మార్పులతో ఫొటోగ్రాఫర్స్ బతుకులు దయనీయంగా మారాయన్నారు. ప్రభుత్వం చేయూత నివ్వాలని కోరారు. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించాలని, ఆరోగ్యం, విద్యా పరంగా లబ్ధిచేరే విధంగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న డబుల్‌బెడ్రూమ్‌లు ఇళ్లులేనివారికి ఇవ్వాలని కోరారు. అనంతరం ఫొటోగ్రాఫర్స్‌కు ఐడికార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, సురేష్, శ్రీనివాస్, విజయ్, పాండు రాగవేందర్‌గౌడ్, శ్రీనివాస్, అసోషియెషన్ నాయకులు నర్సింలు, గంగాదర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఫొటోగ్రాఫర్స్‌కు ఐడీ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు



నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్స్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ..

న్యూస్ బాక్స్



వరదపాశం పోస్తున్న గ్రామస్తులు

వానకోసం వరద పాశం

కుల్కచర్ల: వర్షాలు కురువాలని కోరుతూ మండల పరిధిలోని బడెంపల్లిలో వరద పాశం పోశారు. గ్రాస్తులందరూ కలిసి గంగమ్మ తల్లికు పూజలు చేశారు. అనంతరం పాశం పోసి వర్షాలు కురవాలని ప్రార్థించారు.

టీఎంటీయూ మద్దతు

పరిగి: ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సర్వీసులో ఉంటూ చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం అడ్డుకుంటుందని టీఎంటీయూ పరిగి మండల అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి బిచ్చయ్యలు నొక ప్రకటనలో ఆరోపించారు.

జీవో నెంబర్ 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సర్వీసులో ఉంటూ ఉన్నత విద్యనందించే అవకాశం రాజ్యాంగబద్ధంగా సంక్రమించిందన్నారు. ప్రభుత్వం ఈ హక్కును కాలరాయటాన్ని నిరసిస్తూ తెలంగాణా ఎస్సీ, ఎస్టీ సంఘాలు డీఎస్సీ ముట్టడికి పిలుపు నిచ్చాయని తెలిపారు. ముట్టడికి టీఎంటీయూ పూర్తి మద్దతు నిస్తోందని వారు పేర్కొన్నారు.

రేపు రుద్రాభిషేకం

అనంతగిరి: మండలంలోని మదన్‌పల్లి సమీపంలో ఉన్న లొంకల సంగమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రుద్రాభిషేకం చేస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్నామన్నారు. అనంతరం అన్నదానం చేస్తారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దామగుండంలో భక్తుల సందడి



రామలింగేశ్వర స్వామి

పూడూరు:

శ్రావణమాసం ఆఖరి శనివారం సందర్భంగా దామగుండ క్షేత్రంలో భక్తులు కిక్కిరిసిపోయారు. పవిత్రమాసమైన శ్రావణమాసంలో భక్తులు అధిక శాతం దామగుండ రామలింగేశ్వరుని దర్శిస్తారు. ఇక్కడ ఉన్న గుండంలో స్నానమాచరిస్తే పుణ్యనదుల్లో చేసిన ఫలితం దక్కుతుందని ప్రతీతి. కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న రామలింగేశ్వరుని శ్రావణమాసంలో కొలిస్తే కష్టాలన్నీ దూరమవుతాయని, కోరుకున్న కోరికలు తీరతాయని భక్తుల విశ్వాసం.



పుష్కరిణి నుంచి వస్తున్న భక్తులు



ఆలయ ప్రాంగణంలో భక్తుల ప్రదక్షిణలు

తాగునీటి నివారణకు చర్యలు

కుల్కచర్ల: గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ముజాహిద్‌పూర్ సర్పంచ్ సార సునీత అన్నారు. గ్రామంలో కొత్తగా బొరువేసి మెటారు బిగించి ప్రారంభించారు. వర్షాకాలంలో తాగునీటి విషయమై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలుషితమైన నీరు తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఇంటర్వ్యూ



ఆంజనేయులు
అంశం: శాంతిభద్రతలు
చన్గోముల్ ఎస్‌ఐ



ప్రశ్న: శాంతిభద్రతలను ఎలా కాపాడుతున్నారు?

జవాబు: ప్రతిగ్రామానికి ఒక కానిస్టేబల్‌లను నియమించి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: గుట్కాలపైఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: మండలంలో చాలా వరకు కిరాణాదుకాణాల్లో తనిఖీలు నిర్వహించాం. ఇప్పటికే నాలుగు దుకాణా యజమానులపై కేసులు నమోదు చేశాం.

ప్రశ్న: బెల్టు షాపులపై చర్యలు తీసుకుంటున్నారా?

జవాబు: గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించకుండా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పిస్తున్నాం.సాయంత్రం సమయాల్లో వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నాం.బ్రీత్ ఎనలైజర్‌తో మద్యం సేవించి వాహనం నడుపుతున్నవారికి చెక్ పెడుతున్నాం.

ప్రశ్న: అక్రమ రవాణాను ఎలా అరికడుతున్నారు?

జవాబు: వాహనాలను తనిఖీ చేస్తున్నాం. అనుమతులు లేకుంటే కేసులు నమోదు చేస్తున్నాం. – **పూడూరు:**

సమర శంఖానికి తరలిరండి

పరిగి: సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలనే డిమాండ్‌తో నిర్వహించ తలపెట్టిన సమర శంఖం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు పరిగిలో ఛలో శంషాబాద్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సమర శంఖం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంఘాలకతీతంగా సీపీఎస్ విధానం రద్దు కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో ఎంఈఓ అంజిలయ్య, ఆయా సంఘాల నాయకులు రవిందర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, సత్యనారాయణ్‌రెడ్డి, వీరేశం, పాండురంగా చారి, శంకర్‌రావు, ఉస్మాన్, ప్రసాద్‌కుమార్, బాలకృష్ణ, సుందర్, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు



అసంపూర్తి పనులు



మండల పరిధిలోని చెన్‌గేస్‌పూర్ గ్రామ పంచాయతీ భవనం అసంపూర్తిగా మిగిలింది. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన భవనం పిల్లర్ల వరకు భవన నిర్మాణం పనులు చేపట్టారు.దీంతో పంచాయతీ భవనం ఫిల్లర్లకే పరిమితమైంది.

- తాండూరు

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

వేళాపాళాలేదు..

సమయపాలన పాటించని ఆర్టీసీ

ఉదయం కళాశాలకు.. సాయంత్రం ఇళ్లకు ఆలస్యం

విద్యార్థుల ఇబ్బందులు

యాలాల:

పాఠశాల, కళాశాల విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లాలంటే ఇబ్బందే. ఉన్న ఒకే ఒక్క బస్సు సర్వీసుతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల అరకొరతో ఉదయం తరగతులకు సమయానికి అందుకోలేక, సాయంత్రం ఇంటికి వెళ్లేసరికి చీకటి పడుతుండడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. యాలాల మండలంలోని తాండూరు– దేవనూరు, తాండూరు– ముద్దాయిపేట తదితర మార్గాల్లో కళశాలల సమాయానికి అనుగుణంగా బస్సు సేవలు లేవు. ముద్దాయిపేట మార్గంలో తాండూరుకు వెళ్లే విద్యార్థులు సుమారు 150 మందికి పైగా ఉన్నారు. అచ్యుతాపూర్, దువ్వచర్ల, బాగాయిపల్లి, పగిడియాల తదితర గ్రామాల నుంచి రాకపోకలు కొనసాగిస్తుంటారు. అయితే ఈ మార్గంలో ఉదయం 8 గంటలకు ముద్దాయిపేట నుంచి తాండూరు వెళ్లే సర్వీసు మధ్యలో దువ్వచర్ల, అచ్యుతాపూర్ మీదుగా వెళ్తుండడంతో విద్యార్థులతో కిక్కిరిసిపోయి వస్తోంది. తీరా కళాశాలలకు ఆలస్యంగా వెళుతున్నారు. సాయంత్రం తాండూరు నుంచి 4 గంటలకు ఒకే బస్సు సర్వీసు ఉంది. బస్సు అందుకోలేక చాలా మంది విద్యార్థులు ఇంటికి వచ్చేసరికి చీకటి పడుతోంది. ఈ విషయమై ఇటీవల విద్యార్థులు బాగాయిపల్లి చౌరస్తాలో దాదాపు గంటన్నర పాటు రోడ్డుపై ధర్నా చేశారు. తాండూరు నుంచి దేవనూరు మార్గంలో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్నత చదవుల నిమిత్తం తాండూరు వెళ్తుంటారు. ఈ మార్గంలో పరిమిత సంఖ్యలో సేవలతో బస్సు టాపులపై ప్రయాణించాల్సిన పరిస్థితి. ఈ విషయంలో ఆర్టీసీ అధికారులు స్పందించి అదనపు బస్సు సర్వీసులు నడిపితే సమస్య ఏర్పడదని అంటున్నారు.



బాగాయిపల్లి చౌరస్తాలో బస్సుల కోసం విద్యార్థుల ధర్నా (ఫైల్)



తాండూరు- దేవనూరు మార్గంలో విద్యార్థులతో కిక్కిరిసిన బస్సు

zone guide

నేడు గౌతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాండూరు: మండల పరిధిలోని గౌతాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూడు ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది.

నేడు వైఎస్సార్‌సీపీ పెద్దేముల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం

పెద్దేముల్: వైఎస్సార్సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలంలోని తింసాన్‌పల్లి గ్రామంలో నేడు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు యాదయ్య, కోశాధికారి నర్సిములు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో మండల అధ్యక్షుడి ఎన్నికతో పాటు ఇతర అంశాలపై చర్చించనున్నట్లు వివరించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తాండూరులో కూరగాయల ధరలు.. కిలోకు

టమాట	రూ.40	బీన్స్	రూ.40
ఆలుగడ్డ	రూ.20	బీర	రూ.30
దొండ	రూ.30	కాకర	రూ.40
క్యారెట్	రూ.80	వంకాయ	రూ.50
ఉల్లి	రూ.40	చిక్కుడు	రూ.40
పచ్చి మిర్చి	రూ.40	క్యాలీఫ్లవర్	రూ.30
క్యాబేజి	రూ.20	కీర	రూ.40
బెండ	రూ.30	క్యాప్సికం	రూ.40

కొనసాగుతున్న ఉపాధి సామాజిక తనిఖీ

తాండూరు : మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలు కొనసాగుతున్నాయి. 2016 ఫిబ్రవరి నుంచి 2017 మార్చి వరకు దాదాపు మండలంలో రూ.6 కోట్లతో ఉపాధి పనులు జరగ్గా ఈ నిధులకు సంబంధించి 25 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీలు సిబ్బంది చేస్తోంది. మండల పరిధిలోని అంతారం గ్రామంలో శనివారం సామాజిక తనిఖీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించింది. ఉపాధి కూలీల ఇళ్ల వద్దకు వెళ్లి పనులు చేశారా.. కూలీ డబ్బులు అందాయా అని తదితర ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకున్నారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం, నాఫెడ్ కంపోస్ట్ లాంటి వాటికి బిల్లులు వచ్చాయా అనే కోణంలో తనిఖీలు చేస్తున్నారు.



అంతారంలో కూలీలో మాట్లాడుతున్న సిబ్బంది

మీజిల్స్, రూబెల్లాను పారదోలుదాం

యాలాల: మీజిల్స్, రూబెల్లాలను పారదోలేందుకు అందరూ సహకరించాలని, వాటి నివారణ టీకాపై అవగాహన పెంచాలని అచ్యుతాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మీజి ల్స్, రూబెల్లా టీకాలపై అచ్యుతాపూర్‌లో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య భారతవనిగా మా ర్చడం కోసం అందరూ ముందుకురావాలన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు ఈ టీకా తప్పక వేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జ్యోత్స్న, ఉపాధ్యాయుడు రమేశ్, ఎస్ఎంసీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి ఉన్నారు.



అచ్యుతాపూర్‌లో విద్యార్థుల ర్యాలీ

లోకల్ వాయిస్

డీఎస్సీని ప్రకటించాలి



డీఎస్సీపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన తెలపాలి. డీఎస్సీ కోసం నిరుద్యోగులు కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఉద్యోగాల కోసం యువత ఆందోళన చెందుతోంది. వెంటనే ఉద్యోగ ప్రకటనలు విడుదల చేయాలి.

- సంఘమేశ్వర్, విద్యావలంటీర్, గాజీపూర్

నీటి వృథాను అరికట్టాలి



మండల పరిధిలోని ఐనెల్లి గ్రామంలో నీరు వృథాగా పోతోంది. నల్లాలకు ఆన్‌ఆఫ్ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో తాగు నీరు నేలపాలవుతున్నాయి. తాగు నీటి కొరతతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. నీటి వృథాను అరికట్టాలి.

- నందు, యువకుడు, ఐనెల్లి



వెండితెర



నేనేరాజు నేనేమంత్రి: శాంతిమహల్ 11.00, 2.00, 6.00, 9.00
నిన్నుకోరి: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
ఫిదా: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
జయ జానకి నాయక: చంద్ర 11.00, 2.00, 6.00, 9.00

ఎల్మకన్నె రోడ్డు గుంతలమయం

మండల పరిధిలోని ఎల్మకన్నె గ్రామానికి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాండూరు - ఎల్మకన్నె మార్గంలో చెన్‌గేస్‌పూర్ గ్రామం వద్ద రోడ్డు గుంతలుపడింది. వాహనదారులతో పాటు బాటసారులు ఆ మార్గంలో వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

- తాండూరు



న్యూస్ బాక్స్

నేడు శాంతికమిటీ సమావేశం

తాండూరు: పట్టణంలోని తులసీ గార్డెన్‌లో నేడు శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తాండూరు పట్టణ సీఐ ప్రతాపలింగం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, వినాయక మండప నిర్వాహకులు హాజరుకావాలని కోరారు.

సంగెంకాలన్‌లో ఉచిత వైద్య శిబిరం



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

తాండూరు: ద ఇండియా సిమెంట్ (ఐసీఎల్) ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సంగెంకాలన్ గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 240 మందికి మధుమేహం, 44 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 8 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయాలని నిర్ణయించారు. 14 మందికి వినికిడి పరీక్షలు చేసి యంత్రాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రత్నాకర్, కంపెనీ ప్లాంట్ ఇన్‌చార్జి సుభాశ్‌చంద్రబోస్, హెచ్‌ఆర్ విభాగం డీజీఎం మోజం, సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు.



శిబిరంలో వృద్ధుడికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

డాక్ సేవకుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

సంఘీభావం తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

తాండూరు: గ్రామీణ డాక్ సేవకులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్ డిమాండ్ చేశారు. తాండూరు తపాలా కార్యాలయం ఎదుట గ్రామీణ డాక్ సేవకులు, జీడీఎస్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారానికి 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారికి మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. గ్రామీణ ప్రాంత తపాలా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం శోచనీయమన్నారు. జీడీఎస్ ఉద్యోగులకు మద్దతుగా తమ పార్టీ పార్లమెంట్‌లో చర్చిస్తుందని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చాకా తపాలా ఉద్యోగులు భరోసా కోల్పోతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉత్తమ్‌చంద్ తదితరులున్నారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత తపాలా ఉద్యోగుల సమ్మెకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు.

కోనాపూర్‌లో వైభవంగా ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠ

తాండూరు: మండల పరిధిలోని చెన్‌గేస్‌పూర్ అనుబంధ గ్రామం కోనాపూర్‌లో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ శనివారం వైభవంగా జరిగింది. 150 ఏళ్ల నాటి ఆంజనేయస్వామి ఆలయం కూల్చివేసి కొత్తగా ఆలయం నిర్మించడంతో శనివారం స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజుగౌడ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజుగౌడ్, నాయకులు వెంకట్రాంరెడ్డి, మహేశ్‌కుమార్, గోవింద్, రాజన్‌గౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, వెంకటేష్, బిచ్చయ్య గౌడ్, నాగరాజుగౌడ్, బిచ్చప్ప, వెంకటయ్య ఉన్నారు.



పూజలు చేస్తున్న కోనాపూర్ గ్రామస్తులు

అనాథలకు ఫొటోగ్రాఫర్ల చేయూత



ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

తాండూరు: ఫొటోగ్రాఫర్లు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత తెలిపారు. తాండూరు పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్లు శనివారం ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా తాండూరులోని అనాథ ఆశ్రమంలో చిన్నారులకు పండ్లు, బట్టలు, తినుబండారాలను పంపిణీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి జయప్రసాద్, వైస్ చైర్మన్ ఆసిఫ్, ఫొటోగ్రాఫర్ల అసోషియేషన్ అధ్యక్షుడు శరణబసప్ప, నాయకులు లిట్టు, నరేందర్, మంబపూర్ వెంకటయ్య, అఖిల్ శ్రీనివాస్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వెంకటేశ్వర్‌గౌడ్
అంశం: శాంతిభద్రతలు
హోదా: ఎస్‌ఐ యాలాల



గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

ప్రశ్న: వినాయక చవితి ఉత్సవాలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: వినాయక చవితి ఉత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందస్తుగా పోలీస్‌స్టేషన్‌లో వివరాలు నమోదు చేయాలి. పోలీసుల అనుమతితో మండపాలు ఏర్పాటుచేసుకోవాలి.

ప్రశ్న: డీజే, మైకులకు అనుమతి ఇస్తున్నారా?

జవాబు: వినాయక నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం రాత్రి 10 గంటల వరకు మైకులకు అనుమతి ఉంది. రోగులు, పిల్లల దృష్ట్యా రాత్రి పది తరువాత మైకులు బంద్ చేయాలి.

ప్రశ్న: నిమజ్జనానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోనున్నారు?

జవాబు: నియోజకవర్గ స్థాయిలో నిమజ్జనం కోకట్ కాగ్నా నదిలో చేస్తారు. నదీప్రాంతంలో పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నాం. గ్రామాల్లో నిమజ్జనం సందర్భంగా మద్యపాన విక్రయాలు నిషేధం. మద్యంతాగి నిమజ్జనంలో పాల్గొనే వారిపై చర్యలు తీసుకుంటాం.

సోషల్ మీడియాతో బీజేపీని పటిష్టంచేస్తాం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిరణ్‌చంద్ర

తాండూరు: సోషల్ మీడియా ద్వారా పార్టీని విస్తృతంగా ప్రచారం చేసి వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిరణ్‌చంద్ర తెలిపారు. తాండూరు పట్టణంలోని సరస్వతి శిశుమందర్ ఉన్నత పాఠశాలలో శనివారం సోషల్ మీడియా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాలో ఒబామా, ఉత్తర్‌ప్రదేశ్‌లో విజయదుందుభి ఎగురవేయడానికి కారణం సోషల్ మీడియా అని తెలిపారు. పార్టీని బూత్‌స్థాయి నుంచి పటిష్టం చేస్తామన్నారు. రాష్ట్రంలో 2019లో అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. 120 నియోజకవర్గాల్లో 25 వేల నుంచి 30 వేల మంది సోషల్ మీడియా కార్యకర్తలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వివేకానందరెడ్డి, బీజేవైఎం ఐటీ ఇన్‌చార్జి వివేక్, రాష్ట్ర కోశాధికారి రమ్యతేజ, కార్యనిర్వాహక కార్యదర్శి నాగేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వివేక్, నాయకులు భద్రేశ్వర్, కృష్ణ ముదిరాజ్, శ్రీను రాజేందర్, అనిల్, కిరణ్‌గోవింద్, తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిరణ్‌చంద్ర



బంట్వారం(కోట్‌పల్లి): ఎన్కేపల్లి లింక్ రోడ్డు కంకర తేలి అధ్వానంగా తయారైంది. జిన్నారం గేటు నుంచి దాదాపు రెండు కిలోమీటర్లు నడవడానికి వీలులేకుండా తయారైంది. కొంత దూరం మెటలింగ్ చేసినప్పటికీ ప్రస్తుతం కంకర తేలింది. దీంతో ఎన్కేపల్లి, ఎన్నారం, బంటా్వరం తదితర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

రుబెల్లా టీకాతో మేలు

– జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



నవాబుపేట: టీకా వేస్తున్న దృశ్యం



మొరంగపల్లి పాఠశాలలో..



మోమిన్‌పేట: టీకా సూది ఇస్తున్న వైద్యాధికారి

నవాబుపేట: తట్టు, రుబెల్లా టీకాలతో పిల్లలకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. మండలంలోని పులుమామిడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా అమ్మతల్లి అని వివిధ రకాల చర్మ వ్యాధులతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఇక తట్టు, రుబెల్లా టీకాలతో అలాంటి రోగాలేవీ దరిచేరవన్నారు. కార్యక్రమంలో మండ ల వైద్యాధికారి రేవతి, హెచ్‌ఎం పాం డు, ఏఎన్‌ఎం శంకరమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ కిష్టయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తట్టు టీకాలు తప్పనిసరి

మోమిన్‌పేట: తట్టు టీకాలను తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి అబ్దుల్లా తెలిపారు. మండలంలోని మేకవనంపల్లిలో విద్యార్థులకు మిజిల్స్, రుబెల్లా టీకాలను శనివారం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకా అనగానే విద్యార్థులు భయాందోళనకు గురవుతారన్నారు. భవిష్యత్తులో ప్రాణాపాయం ఉన్న తట్టు నుంచి రక్షణ పొందేందుకే ఈ సూది మందులని తెలిపారు. తట్టు సోకడం వల్ల కొంత మందికి అంధవికారంగా అవుతారన్నారు. అందుకోసం భవిష్యత్తులో పిల్లలకు తట్టు సోకకుండా ఉండేందుకు ఈ టీకాలు ఇస్తున్నారన్నారు. 9నెలల నుంచి 15ఏళ్ల లోపు ఉన్న పిల్లలు ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

గురుదోట్లలో రెవెన్యూ గ్రామసభ

ధారూరు: మండలంలోని గురుదోట్లలో రెవెన్యూ గ్రామసభను శనివారం నిర్వహించారు. గ్రామ సభలో తహసీల్దార్ గాయాత్రి పాల్గొని రైతుల దరఖాస్తులను పరిశీలించి రికార్డులను సరిచేశారు. రైతుల నుంచి పట్టాదారు పేర్లలో మార్పులు, చేర్పులు, సర్వేనంబర్, ఖాతా నంబర్, విస్తీర్ణంలో పొరపాట్లు, మృతి చెందిన వారిస్థానంలో విరాసత్ కోసం దరఖాస్తులు తీసుకున్నారు. మొత్తం 542 ఖాతా నంబర్లు ఉండగా 56 దరఖాస్తులు అందాయి. దరఖాస్తులను పరిశీలించిన తహసీల్దార్ గాయత్రీ ఆయా రైతుల భూమి రికార్డులను తనిఖీ చేశారు. రైతులు భూ రికార్డుల్లో జరిగిన పొరపాట్లను సరిచేసి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామన్నారు. ఈ సభలో ఆర్‌ఐ యాదయ్య, వీఆర్‌ఓ శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

'స్వచ్ఛభారత్'లో మురుగు కాల్వల శుభ్రం

మోమిన్‌పేట: స్వచ్ఛ భాతర్ వారోత్సవాల్లో భాగంగా మొరగంపల్లిలో మురుగుకాల్వలను పంచాయతీ సిబ్బంది శనివారం శుభ్రం చేశారు. వర్షాకాలంలో వ్యాధులు సక్రమించకుండా మురుగు కాల్వల శుభ్రం, తాగునీటి పైపులైన్ లికేజీలను అరికట్టడం, గుంతలను పూడ్చడం తదితర పనులు చేపట్టాలి. అందుకోసం పంచాయతీల్లో స్వచ్ఛ భారత్ వారోత్సావాలు చేపట్టింది. అందులో భాగంగా మొరంగపల్లిలో మురుగు కాల్వలను శుభ్రం చేయిస్తున్నారు.

చెరువులకు పాలక మండళ్లను నియమించండి

మోమిన్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పాలక మండళ్లను ఏర్పాటు చేయకపోవడంతో ఆయకట్టు సవ్యంగా జరగడంలేదని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్ అన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా పూడిక తీత, మరమ్మతులను చేస్తూ నవీకరణ దిశగా పనులను చేపట్టుతున్నా, చెరువుల్లో నీరు ఉన్నా ఆయకట్టు నిర్ధేశించిన స్థాయిలో సాగు జరగడం లేదన్నారు. ఈ పాలక మండళ్ల గడువు ముగిసి కొన్నేళ్లు గడుస్తున్నా ఎన్నికలు జరుపకపోవడంతో నిర్వీర్యం అవుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే పాలక మండళ్లకు ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు.

కష్టపడితేనే ఉన్నతస్థాయికి చేరుతాం



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

వికారాబాద్ అర్బన్: ప్రతీ విద్యార్థి నిరంతరంగా కష్టపడితేనే జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని సరస్వతీ జూనియర్ కళాశాల చైర్మన్ వెంకట్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గౌలీకర్ ఫంక్ష న్ హాలులో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్స రం విద్యార్థుల స్వాగత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైందన్నారు. ఈ స్టేజీలో కష్టపడి చదివితే భవిషత్‌లో అంతగా సుఖపడుతారన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బస్వరాజ్ మాట్లాడుతూ కళాశాల స్థాపించిన నాటి నుంచి సాధారణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులతోనే అసాధారణ మార్కులు సాధించి కీర్తిప్రతిష్టలు పెంచుతున్నారన్నారు. మహనీయులైన స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం వంటి వారిని ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విశ్వభారతీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పుస్తకాలు చదవాలన్నారు. చైనా ఫోన్‌లపై మోజు ఎక్కువగా ఉందని, దాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

జ్ఞాపకాలను పదిలపరిచేది ఫొటోగ్రఫీ



మోమిన్‌పేట: జ్ఞాపకాలను పదికాలాల పాటు పదిలంగా ఉంచేందుకు ఉపయోగపడేదే ఫొటోగ్రఫి అని మండల ఫొటో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు బస్వరాజు అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఫొటోగ్రఫీ ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తోందన్నారు. ఫొటోల వల్ల ప్రపంచంలో ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఉన్న వింతలను నేడు చూడగల్గుతున్నామన్నారు. ఒకప్పుడు కొందరికే పరిమితమైన ఫొటోగ్రఫీ సాంకేతిక పరిజ్ఞానం వల్ల ప్రతి ఒక్కరి చేతిలో కెమెరాలు ఉన్నాయన్నారు. స్మార్ట్ ఫోన్‌ల వల్ల రోజు వారి సంఘటనలు కళ్ల ముందు చూడగల్గుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, కార్యదర్శి గోపాల్, ఫొటోగ్రాఫర్లు శేఖర్, శ్రీశైలం పాల్గొన్నారు.

గ్రామ స్థాయి కమిటీలు వేస్తాం: బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న రాములు

అనంతగిరి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ కమిటీలను గ్రామస్థాయి నుంచి వేసి పటిష్టవంతం చేస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. వికారాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓబీసీల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడుతోందన్నారు. ఓబీసీలకు అన్ని అవకాశాలు రావాలని ఆకాంక్షిస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శివరాజు, జిలా పార్టీ ప్రధాన కార్యదర్శులు రమేష్‌కుమార్, పాండుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ఇన్‌చార్జి నర్సింగ్‌రావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొప్పి సురేష్, కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

పంచాయతీగా ఏర్పాటు చేయాలి

మోమిన్‌పేట: మండలంలోని ఎన్కేపల్లి పంచాయతీకి అనుబంధ గ్రామమైన సయ్యద్ అల్లీపూర్‌ను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డికి ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. సీనియర్ టీఆర్‌ఎస్ నాయకులు నరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో సయ్యద్‌అల్లిపూర్‌వాసులు మంత్రిని శనివారం కలిశారు. పంచాయతీకి వెళ్లాలంటే 9 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోందని వారు వాపోయారు. మంత్రిని కలిసిన వారిలో కమాల్‌రెడ్డి, రంగారెడ్డి, నర్సింహ్మారెడ్డి, గోపాల్, ముకుంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



జయ జానకీ నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30
నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00

సార్లూ.. జర సూడండ్రి



అనంతగిరి: వికారాబాద్ మండలంలోని గొట్టిముక్కుల అనుబంధ గ్రామమైన ఐనాపూర్‌లో ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు కూడా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కిటికీలు, డోర్లు పూర్తిగా పాడయ్యాయి. దీంతో ఉపాధ్యాయులు తట్టు, కవర్లు కట్టి కొనసాగిస్తున్నారు. వర్షం పడితే నీరంతా స్కూల్‌లోకి వస్తోంది. పాఠశాల ముందు భాగంలో ఉన్న రెండు గ్రిల్స్‌లో ఒకదానిని బిగించి, రెండో దాన్ని వదిలేశారు. గ్రిల్స్ లేకపోవడంతో పిల్లలు అందులో ఆడుకుంటున్నారు. పిల్లలు కిటికీలోంచి కిందపడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి కిటికీలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అభివృద్ధి ఎక్కడ?

- అభివృద్ధికి ఆమడదూరంలో ఐనాపూర్
- మౌలిక వసతుల్లేక కొట్టుమిట్టాడుతున్న అనుబంధ గ్రామాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



నాచుపట్టిన వాటర్ ట్యాంకర్



ఇళ్ల మధ్య పెరిగిన పిచ్చిమొక్కలు

అనంతగిరి: మండలంలోని ఐనాపూర్ గ్రామం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో ఆ గ్రామంలో సమస్యలు తాండవిస్తున్నాయి. గొట్టిముక్కులకు అనుబంధ గ్రామమైన ఐనాపూర్‌లో సుమారు 250 మంది జనాభా ఉంటారు. 40 వరకు కుటుంబాలు జీవిస్తున్నాయి. అభివృద్ధిని ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటివరకు గ్రామంలో ఒక్క సీసీ రోడ్డు కూడా వేయించలేదని, గ్రామానికి ప్రధాన రోడ్డు నుంచి సగం వరకే బీటీ రోడ్డు ఉందని, సగం రోడ్డు మొత్తం కంకర తేలడంతో దానిపైనే ప్రయాణించాల్సిన దుస్థితి దాపురించిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కూడా సీసీ రోడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్లు లేక ఇండ్ల ముందు బురదమయంగా మారుతోంది. గ్రామంలో తాగునీటి సరఫరాకు రెండు మినీ వాటర్ ట్యాంకులు ఉన్నాయి, కానీ అవి పూర్తిగా నాచు పట్టిపోయాయి. నీరు కూడా వృథాగా పోతోంది. విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో నిత్యం రాత్రి అయ్యిందంటే చాలు ప్రజలు బయటకు వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు. వర్షకాలం కావడంతో ఇండ్ల మధ్య ఏపుగా పిచ్చిమొక్కలు పెరిగాయి. ఈ మధ్య పాము సంచరించడంతో చుట్టు పక్కల ఇండ్ల ప్రజలు జంకుతున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ కింద పనులు కొనసాగుతున్నాయి. గత 4–5 నెలల కిందట గ్రామంలో కొత్త వాటర్ ట్యాంకు నిర్మిస్తామని ముగ్గు కూడా వేశారు. ఇపుడేమో పాత మినీ వాటర్ ట్యాంకర్లలోనే కనెక్షన్లు ఇస్తామని పేర్కొనడంతో గ్రామస్తులు అంగీకరించడం లేదు. ఈ మినీ వాటర్ ట్యాంకులు శిథిలావస్థలకు చేరుకున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకుని తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సీసీ రోడ్లు లేవు



సీసీ రోడ్లు లేక నానా అవస్థలు పడుతున్నాం. ఈ పాలనలో ఒక్క సీసీ రోడ్డు కూడా వేయలేకపోయారు. మురుగు కాల్వలు లేకపోవడంతో వర్షాలు కురిస్తే చాలు రోడ్లు లేకపోవడంతో బురదమయంగా మారుతాయి. వీధి లైట్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నాం.

– కిష్టయ్య, ఐనాపూర్

స్పందించాలి



గ్రామంలో ఉన్న సమస్యలను చూసైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి. గ్రామంలో ఇండ్ల మధ్య పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు, విష కీటకాలు సంచరిస్తున్నాయి. ప్రధాన రోడ్డు నుంచి బీటీ రోడ్డు లేకపోవడంతో కంకర రోడ్లలోనే ప్రయాణించాల్సి వస్తుంది.

–అనంతయ్య, ఐనాపూర్

Zone Guide

రేపు రుద్రాభిషేకం

అనంతగిరి: మండలంలోని మదన్‌పల్లి సమీపంలో ఉన్న లొంకల సంగమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రుద్రాభిషేకం చేస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్నామన్నారు. అనంతరం అన్నదానం చేస్తారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

అనంతగిరి: వికారాబాద్ పట్టణానికి సమీపంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాస చివరి సోమవారాన్ని పురస్కరించుకుని పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి, శివశంకర్ స్వామి తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 5గంటలకు మహా రుద్రాభిషేకం, 10గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు ఎన్ఐఓఎస్ అక్షరాస్యతా పరీక్షలు

మోమిన్‌పేట: గ్రామాల్లో 15 ఏళ్లు నిండిన వయోజనులకు నేషనల్ లిటరసీ అథారిటీ వారు ఎన్ఐఓఎస్ సంస్థ ద్వారా అక్షరాస్యతా పరీక్షలను ఆదివారం నిర్వహిస్తున్నట్లు సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ కృష్ణ తెలిపారు. మండలంలోని 20 పంచాయతీల పరిధిలో 400 మంది అక్షరాస్యులకు ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. అక్షరాస్యులు, బడి మధ్యలో మానేసినవారు, గత ఎన్ఐఓఎస్‌లో సి గ్రేడు పొందిన వారు ఈ పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు. ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష రాసి ఉత్తీర్ణత పొందడం వల్ల అక్షరాస్యులుగా అధికారిక గుర్తింపు వర్తిస్తుందన్నారు. అన్ని పంచాయతీల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎప్పుడైనా పరీక్ష రాయవచ్చని ఆయన సూచించారు.

ప్రతి ఒక్కరికీ రక్త పరీక్షలు అవసరం



గ్రూపులను వెల్లడిస్తున్న సర్పంచ్

మోమిన్‌పేట: ప్రతీ ఒక్కరికీ రక్త పరీక్షలు అవసరమని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్ అన్నారు. మండల పరిధిలోని మేకవనంపల్లిలో యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్త గ్రూపుల పరీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త గ్రూపులు తెలిసినప్పుడు నేరుగా ఇతరులకు రక్తదానం చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ లీడర్స్ కోఆర్డినేటర్ చంద్రమౌళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ఆందోళన చేస్తున్నఉద్యోగులు

వికారాబాద్ అర్బన్: సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వీ.చిరంజీవి, ఉపాధ్యక్షుడు నవీన్, శ్రీకాంత్ తదితరులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా డీఆర్‌డీఏ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. మండల స్థాయి అకౌంటెంట్, ఆపరేటర్, అటెండర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కించాలన్నారు. టీఆర్‌వీకేఎస్ జిల్లా అధ్యక్షుడు బీ.క్రిష్ణ సమ్మెకు మద్దతు తెలిపారు.

సర్పంచ్, ఎంపీటీసీల గౌరవ వేతనం పెంచాలి



పోస్టర్ విడుదల చేస్తున్న రాజునాయక్

ధారూరు: సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యుల గౌరవ వేతనాన్ని పెంచాలని ధారూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజునాయక్ డిమాండ్ చేశారు. యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో దోర్నాల్‌లో మాజీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్ల డిమాండ్ల సాధన సదస్సు వాల్‌పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరికి గౌరవ వేతనం రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు ఇవ్వాలన్నారు. ఈనెల 22న వికారాబాద్‌లో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు యంగ్ లీడర్స్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు మహిపాల్, యంగ్ లీడర్స్ గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి ఉపేందర్ పాల్గొన్నారు.

పచ్చని అడవులతోనే ప్రగతి



విత్తన బంతులను విసురుతున్న దృశ్యం

అనంతగిరి: పచ్చని అడవులతోనే ప్రగతి సాధ్యమవుతుందని ఎంపీడీఓ సత్తయ్య అన్నారు. మండలంలోని మదన్‌పల్లి అడవుల్లో అధికారులు, సర్పంచ్, ప్రజాప్రతినిధులు కలిసి విత్తన బంతులను శనివారం విసిరారు. 15 రోజుల కిందట మదన్‌పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విత్తన బంతులను విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ హరితహారంలో భాగంగా మండలానికి లక్ష విత్తన బంతులు తయారు చేయాలని ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ అమృత, సూపరింటెండెంట్ చెన్నారెడ్డి, సర్పంచ్ మణెమ్మ, వీఆర్ఓ తులసీరాం, ఏపీఎం లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు వరలక్ష్మి, శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, ప్రసన్నకుమార్, నాగరాజు, ఉపాధి ఈసీ జ్యోతి, టీఏ లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాంచంద్రయ్య, ఉపాధ్యాయులు బాలయ్య, సమద్ పాల్గొన్నారు.